ANDHRA BHOOMI Regd. No. H/SD-6
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone Editorial—73042
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

నమ్మునాగలి
వరిమడిలో నీరు పెట్టిన ఒక పర్యాయం దున్నిన తర్వాత దమ్ము నాగలి రెండు పర్యాయములు నడిపినచో తగిన వరిమడి తయారగును.
నాలుగు నాగళ్ళతో చేయు పని ఒక దమ్ము నాగలితో చేయవచ్చును.
వివరములకు
తరక్ ఇండస్ట్రీస్
18-8-14, లాల్‌దర్వాజా, హైదరాబాద్-2.
ఫోన్: 57280

ఇప్పుడు మీకు కావలసింది మేలైన
మోడెల్లా
రేమాండ్స్
అల్పిత ఊలు
ఆకర్షణీయమైన రంగులలో లభిస్తుంది.
బూలాచంద్ అండ్ కంపెనీ
అబిడ్స్, హైదరాబాద్. ఫోన్: 56288

113983

సంపుటి : 17 సంచిక 332 * సికిందరాబాద్ 5-9-1977 సోమవారం * 6 పేజీలు 30 పైసలు

ఆరుగురు నూతన మంత్రుల పదవీ ప్రమాణ స్వీకారం

ఆదివారంనాడు రాజ్‌భవన్‌లో నూతన మంత్రులచేత గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం. ముఖ్యమంత్రి కూడా చిత్రంలో ఉన్నారు.

నారపరెడ్డికి పంచాయతీరాజ్, మాణిక్‌రావుకు సమాచారశాఖ, అప్పుడుదొరకు మార్కెటింగ్, రాంరెడ్డికి సివిల్ సప్లయ్, వెంకటరావుకు ఉపాధికల్పన, లక్ష్మీనారాయణయాదవ్‌కు వెనుకబడిన తరగతుల శాఖల కేటాయింపు

హైదరాబాద్, సెప్టెంబరు 4

ముగ్గురు కేబినెట్ హోదా మంత్రులు, ముగ్గురు సహాయ మంత్రులను కొత్తగా నియమించడంద్వారా రాష్ట్ర మంత్రివర్గాన్ని నేడు విస్తరించారు. నాలుగు సంవత్సరాలక్రితం12మందిమంత్రులతో ప్రారంభమైన వెంగళరావు మంత్రివర్గం ఇప్పుడు 35 మందికి పెరిగింది. శ్రీ వెంగళరావు తమ మంత్రివర్గాన్ని విస్తరించడం ఇది నాలుగవ సారి.

ఇప్పుడు రాష్ట్ర మంత్రివర్గంలో 17 మంది కేబినెట్ హోదా మంత్రులు, 18 మంది సహాయ మంత్రులు ఉన్నారు.

కొత్త మంత్రులలో శ్రీ కొండా వారపరెడ్డి (ప్రకాశంజిల్లా) శ్రీ ఎం. మాణిక్‌రావు (కరీంనగర్) శ్రీ కె. అప్పుడుదొర (విశాఖపట్నం)తో కేబినెట్‌హోదా ఇచ్చారు. శ్రీ పల్లా వెంకటరావు (తూర్పుగోదావరి) శ్రీ కె. రామిరెడ్డి (వర్గి) శ్రీ కె. లక్ష్మీనారాయణయాదవ్(హైదరాబాద్ నగరం)ను సహాయ మంత్రులుగా నియమించారు.

గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ కొత్త మంత్రులందరిచేత నేడు రాత్రి 8నిలకే ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ అప్పుడుదొర విశాఖపట్నం నుండి రావడం ఆలస్యమైనందువల్ల తర్వాత ప్రమాణస్వీకారం చేశారు.

కొత్త మంత్రులను తీసుకోవడంలో మంత్రిత్వ శాఖలను తిరిగి కేటాయింపుచేయవలసి వచ్చింది. కొందరు సీనియర్ మంత్రులు శ్రీయుతులు పి. రంగారెడ్డి, కె. దొక్కారావు, టి.అంజయ్య, వి. కృష్ణమూర్తినాయుడు, ఎల్. లక్ష్మీదాసు, పి. మహేంద్రనాథ్ నిర్వహిస్తున్న శాఖలను తీసి కొత్త మంత్రులకు కేటాయించారు.

శ్రీ కొండా వారపరెడ్డికి శ్రీ లక్ష్మణదాసు నిర్వహిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖలనిచ్చారు.

శ్రీ మాణిక్‌రావుకు శ్రీ రంగారెడ్డి నిర్వహిస్తున్న వాణిజ్య పన్నులు, సమాచార పౌరసంబంధాలు, సినిమాటోగ్రాఫ్ శాఖలనిచ్చారు. శ్రీ అంజయ్యకు ఇప్పుడు ఒక కార్మికశాఖ మాత్రమే ఉంది.

శ్రీ దొక్కారావుకు అదనంగా ఇచ్చిన దేవాదాయ ధర్మాదాయశాఖను శ్రీ లక్ష్మణదాసుకు, శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు నిర్వహిస్తున్న ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్, శ్రీ అంజయ్య, నిర్వహిస్తున్న ఉపాధికల్పనాశాఖ శ్రీ పి. వెంకటరావుకు, శ్రీ పల్లా సుబ్బారాయుడు నిర్వహిస్తున్న సివిల్ సప్లయ్‌శాఖను శ్రీ కె. రామిరెడ్డికి ఇచ్చారు. శ్రీ బట్టం శ్రీరామమూర్తి నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ, పి. మహేంద్రనాథ్ నిర్వహిస్తున్న మార్కెటింగ్‌శాఖను ఇంకా వేరేహోదాలేని కార్పొరేషన్‌శాఖను శ్రీ అప్పుడుదొరకు, శ్రీ కె. వి. నరసప్ప నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖలను శ్రీ లక్ష్మీనారాయణయాదవ్‌కు ఇచ్చారు.

రాష్ట్రభవన్ దర్బార్ హాలులో జరిగిన కొత్తమంత్రుల ప్రమాణస్వీకారోత్సవానికి విధానపరిషత్తు అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, అధికారులు, ఆనధికార ప్రముఖులు హాజరైనారు.

శ్రీ అప్పుడుదొర తెలుగులో, తక్కిన ఐదుగురు ఇంగ్లీషులో ప్రమాణస్వీకారం చేశారు.

మంత్రివర్గ విస్తరణ తర్వాత మంత్రుల శాఖలు తత్క్రింది విధంగా ఉన్నాయి.

శ్రీ పి. రంగారెడ్డి ఆర్థికశాఖ వసతి సౌకర్యాల కల్పన, శ్రీ దొక్కారావు వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, ఆయకట్టు ప్రాంతం అభివృద్ధి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు మధ్యతరహా నీటిపారుదల, పరిదల నిర్మాణం, రైస్‌మిల్, శ్రీ టి. అంజయ్య కార్మికశాఖ శ్రీ జలగం కొలాపు లక్ష్మణదాసు దేవాదాయ. ధర్మాదాయశాఖ శ్రీ పల్లా సుబ్బరాయుడు సివిలిపై పరిపాలన, పట్టణ ప్రణాళిక, శ్రీ కొమ్మూరి అప్పుడు దొర గిరిజన సంక్షేమం మార్కెటింగ్, గిడ్డంగులు, శ్రీ రొంగళి నారపరెడ్డి పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, శ్రీ ఎం. మాణిక్యరావు వాణిజ్య పన్నులు, సమాచార, పౌరసంబంధాలు, సినిమాటోగ్రాఫ్. శ్రీ బట్టం శ్రీరామమూర్తి సాంకేతిక విద్య పురావస్తు పరిశోధన, యూత్ సర్వీసులు. శ్రీ పి. మహేంద్రనాథ్ హరిజన సంక్షేమం శ్రీ కె. వి. నరసప్ప చక్కెర మిల్లులు, చేనేత శాఖ అభివృద్ధి శ్రీ పల్లా వెంకటరావు నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ భూగర్భ జలవనరులు, ఉపాధి కల్పన, పారిశ్రామిక శిక్షణ శ్రీ కె. రాంరెడ్డి పౌరసరఫరాలు, రేషనింగ్, శ్రీ లక్ష్మీనారాయణ యాదవ్ వెనుకబడిన తరగతుల సంక్షేమం.

రాష్ట్రభవన్‌లో శ్రీ వెంగళరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తానన్న విధాన సభ ఎన్నికలను సమ్యస్థితిలోనే, ఏకాభిప్రాయం గల రాజకీయ శక్తిగా కాంగ్రెస్‌పార్టీ ఎదుర్కొనేలా చేయడానికి మంత్రివర్గాన్ని విస్తరించినట్లు తెలిపారు. మంత్రివర్గ విస్తరణ గురించి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి తమకు ఏకాభిప్రాయం కుదిరిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుని విన్న ఢిల్లీలో తాను కలుసుకొని మాట్లాడామని ఐదు నిముషాల్లో కొత్తమంత్రుల జాబితాను ఖరారు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఇది ఆఖరు తరవ విస్తరణ అని మంత్రివర్గ విస్తరణ గురించి ఎత్తికలు ఇంకాలంగా చేస్తున్న ఊహాగానాలకు నేటికి యవనికపడినట్లయినదని అన్నారు. ఈ విస్తరణ కేవలం వ్యక్తుల ప్రయోజనాలకు కాక రాష్ట్రప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేశామని శ్రీ వెంగళరావు తెలిపారు.

విధానసభ విధానపరిషత్తు మొత్తం సభ్యుల సంఖ్యలో 10 శాతాన్ని మించి మంత్రిమండలి సభ్యులసంఖ్య ఉండరాదని విలేకరి అడుగగా ముఖ్యమంత్రి అన్నారు

నౌకాదళానికి గస్తీ నౌకల ఆవశ్యకతపై రామ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

హిందూ మహాసముద్రం పై గస్తీ నిర్వహించే నిమిత్తం, భారత నౌకాదళానికి కొన్ని అధునాతన గస్తీ నౌకలు కావలసి ఉందని, రక్షణ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ తెలియజేశారు. స్థానిక హిందీ పత్రిక "లోక్‌రాజ్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విషయం చెప్పాడు

హిందూ మహాసముద్రం చాలా పెద్ద సముద్రం కాబట్టి, గస్తీ లేక్‌పోతే, సముద్రంలో ఎక్కడెక్కడి ఏం జరుగుతుందో తెలుసు కోవడం సాధ్యం కాదని ఆయన వివరించారు. లోగడ తమ రక్షణ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తులు ఇలాంటి గస్తీ నౌకలు తయారీలో దేశం స్వావలంబన సాధించాలన్న ప్రతిపాదనను వచ్చిన విషయం గురించి అడిగ్గా ఈ విషయాన్ని ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తూనే ఉన్నదని ఆయన సమాధానమిచ్చారు ఇందుకు సంబంధించి ఆయన దేశంలో చర్చలు జరుపుతున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

దేశంలో 30 అయుధాల ఫ్యాక్టరీలలో అయుధాలతయారీ అవుతున్నాయని, త్రివిధ దళాలకు అవసరమయ్యే అన్ని రకాలరక్షణ సామగ్రిని ఆ ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేయగలవని ఆయన తెలిపారు. ఇటీవల్లో ప్రొపెల్లింట్ ఫ్యాక్టరీ మంజూరు అయిందనీ, ఆ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభంకాగానే, చిన్న ఆయుధాలు తయారీకి అవసరమయ్యే ఆయుధ సామగ్రి ఉత్పత్తిలో దేశంస్వయం సమృద్ధి కాగలదనీ ఆయన తెలియజేశారు.

బెంగాల్ వరదనిరోధక పథకాలకు 50 కోట్ల సహాయానికి విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబర్ 4

వరద నిరోధక సహాయక పనులకు అవసరమైన 50 కోట్ల రూపాయల సహాయాన్ని ఇస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని పశ్చిమ బెంగాల్ కోరనున్నది. ఈ సందర్భంగా ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ సహాయాన్ని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అర్థించనున్నది.

ముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబసు తనసమాధానాన్ని పత్రికా విలేకరులకు తెలిపారు

కేంద్ర ప్రభుత్వ వరదల నిరోధక విభాగం అదనపు కార్యదర్శి శ్రీ ఎస్. సి. ముఖర్జీ నాయకత్వాన ఇక్కడికి వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో ముఖ్యమంత్రి జ్యోతిబసు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ శ్రీనివాస్‌రాయ్ చర్చలు జరిపారు.

హైదరాబాద్ వాతావరణం

సోమవారంనాడు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం ఒకటి రెండు జల్లులు కురవ వచ్చును.

నేడు నగరంలో రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెంటిగ్రేడు కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెంటిగ్రేడు గాలిలో తేమ 60 శాతం.

రాష్ట్రపతి న్యూయార్క్ ప్రయాణం

సంజీవరెడ్డికి ఢిల్లీలో పార్టీకంగా వీడ్కోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

శస్త్రచికిత్స నిమిత్తం రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేటి ఉదయం న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్ళారు. విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి, ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్, హోంమంత్రి శ్రీ చరణ్ సింగ్, రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ సమాచార ప్రసార మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జత్తీ, ప్రభృతులు రాష్ట్రపతికి హార్దికంగా వీడ్కోలు చెప్పారు.

జట్టి ప్రమాణ స్వీకారం

ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టిచేత భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ హెచ్. ఎం. బేగ్ నేడిక్కడి రాష్ట్రపతి భవనంలో ప్రమాణ స్వీకారం చేయించారు.

నీలం సంజీవరెడ్డి

వ్యవసాయ యంత్రాల రకాలపై పన్ను మినహాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

వ్యవసాయ పనులకు వాడే ట్రాక్టర్ల నైట్రోజనుజాల రకాలపై కేంద్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది.

దిగుమతి చేసుకొనే కొన్నిరకాల నియంత్రిత పేలుడు పదార్థాలపై కస్టమ్స్ పన్నుకు కూడా ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది.

ఏ. సి. సి. కొత్త అధ్యక్షునిగా రహ్మతుల్లా నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 4

కడప రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎస్. రహ్మతుల్లాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షునిగా నామినేట్ చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీపై పని భారాన్ని తగ్గించడానికి తమకు అధికారాన్ని ఇచ్చారని ఏ.సి.సి. వి పునర్నిర్మిస్తూ కొత్త సభ్యుల పేర్లను తాము కొద్దిరోజుల్లో వెల్లడి చేయగలమని ముఖ్యమంత్రి తెలిపారు.

ఏ.సి.సి. లో 210 మంది సభ్యులు కాగా 30 నుండి 35 మంది సభ్యులతో కార్యవర్గం ఉంటుంది.

నూతన మంత్రి ఎం. మాణిక్‌రావు నేడే తిరుపతి పయనం

హైదరాబాద్, సెప్టెంబరు 4

కేబినెట్ హోదామంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ ఎం. మాణిక్‌రావు రేపు ఉదయం తిరుపతి వెడుతున్నారు. ఆతర రేపేన ఆయన తిరిగివస్తారు.

మంత్రివర్గం విస్తరణ ప్రకటించక ముందే ఆయన తిరుపతి వెళ్లాలని సంకల్పించారు.

మీరట్‌లో ఇందిరకు ఘనస్వాగతం

మీరట్, సెప్టెంబర్ 4

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హరిద్వార్‌కు వెళుతూ త్రోవలో నేడు మీరట్‌లో కొంతసేపు ఆగారు. ప్రజలు, అభిమానులు అనేక మంది ఆమెకు ఘనంగా స్వాగతం చెప్పారు. ప్రజల త్రాక్కిసలాటలో హామీయాన కిందపడడం వల్ల శ్రీమతి గాంధీ ప్రసంగించలేక పోయారు. అతర్వాత ఆమె హరిద్వార్‌కు వెళ్ళారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారాయణ్‌దత్తతివారీతదితరులు ఆమెతో పాటు హరిద్వార్ వెళ్ళారు.

ఫుట్బాల్ పిటిషన్‌పై నేడు విచారణ

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 4

రాజకీయ హత్యానేరంపై విన్న అరెస్టయిన పాకిస్తాన్ మాజీ ప్రధాని భుట్టోను బెయిల్‌పై విడుదల చేయడానికి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను లాహోర్ హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

— ఇందిరాగాంధీ ప్రకటన

"ఏక్షణంలోనైనా నన్ను అరెస్టు చేయవచ్చు"

న్యూయార్క్, సెప్టెంబర్ 4 (ఎ ఎఫ్. పి)

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ప్రభుత్వం తనను ఏక్షణంలోనైనా అరెస్టు చేయవచ్చునని భావిస్తున్నట్లు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ "న్యూస్ వీక్" ఇటీవల సంచికలో ప్రచురించిన ఇంటర్వ్యూలో తెలియజేశారు.

"నేనంటే ప్రభుత్వానికి భయం" అని శ్రీమతి ఇందిరాగాంధీ న్యూస్‌వీక్ ఇంటర్వ్యూలో అన్నారు.

"ప్రస్తుత ప్రభుత్వం జరుపుతున్న దర్యాప్తుల ఫలితంగా ప్రతికిణం పోలీసులు నామీద నిఘాపెడి ఉంటున్నారు. నేను ఎక్కడికి వెళ్ళినా వెంటాడుతున్నారు. నాకు ఉత్తరాలు రావడం కూడా ఆలస్యమై పోయింది. విదేశాలకు వెళ్ళి నాభావాలు చెప్పడానికి కూడా నాకు పాస్‌పోర్టు లభించదని అంటున్నారు, అన్నారామె.

ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు లాభకరమైన ఎవిని ఏమీ చేయ జాలదనీ, ప్రజా సంక్షేమం కోసం గత ఐదు నెలల్లోనూ ఏమీ చేయ లేక పోయిందనీ ఆమె విమర్శించారు.

టైమ్స్ మ్యాగజీన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ శ్రీ దేశాయ్ ప్రభుత్వానికి ఒక లక్ష్యమంటూ లేదని అన్నారు.

పూర్వపు ప్రభుత్వం ఏ అక్రమాలు చేసిందని ఆరోపిస్తున్నారో సరిగా అట్టి అక్రమాలను ఈ ప్రభుత్వం చేస్తున్నదని ఆమె అన్నారు.

రాజ్యాంగ బద్ధమైన అత్యవసర పరిస్థితి లేకుండానే అత్యవసర పరిస్థితిలో వలె అరెస్టులూ పత్రికలపై ఆంక్షలు, ఇత్యాదులన్నీ ఇప్పుడు కొనసాగుతున్నాయని ఆమె అన్నారు.

తన ప్రభుత్వంలో జరిగిన లోపాలన్నింటికీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఆమె నిందించారు

నవతరానికి పునాదులు వేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించరాదని రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు జరుగుతున్న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా దేశంలోని ఉపాధ్యాయులందరికీ సహృద్భావ శుభాకాంక్షలు అందచేశారు. ఉపాధ్యాయులపట్ల మనకుగల బాధ్యతలు గుర్తించడానికి, అదేవిధంగా ఉపాధ్యాయులకు వారి బృహత్తర బాధ్యతను గుర్తింపు చేయడానికి యీ ఉపాధ్యాయ దినోత్సవం తోడ్పడాలని ఆయన అన్నారు.

ఉపాధ్యాయు సంక్షేమ శాఖీయ నిధికి సరిపోగా విరాళాలు యివ్వాలని దేశప్రజలకు రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని సందేశం

విజ్ఞానికి ఉపాధ్యాయులు పరైన దేశ నిర్మాతలు తమ అపారమైన విజ్ఞానాన్ని అనుభవాన్ని నవతరానికి ప్రసరింపజేసి, యువకులు తమ కర్తవ్యాన్ని అవగతం చేసుకోవడానికి, పెంపొందించుకోడానికి వీరు దోహదం చేస్తున్నారని ప్రధాని సందేశంలో ప్రకటించారు.

జీవితంలో కాంతి నియమం సాధించిన వారెవ్వరూ తమ జీవితం తొలిదశలో ప్రోత్సాహ ప్రోద్బలాలు అందచేసిన ఉపాధ్యాయులపట్ల కృతజ్ఞతా బద్ధులు కాకుండా వుండలేరు. గురువును దేవునితో సమానమైన మహోన్నత స్థానాన్ని మన సంప్రదాయం కలగజేస్తున్నది. సమాజం ఉపాధ్యాయుల నుంచి అభిలషించిన మేరకు వారు సేవచేసినంతకాలం వారి సంక్షేమాన్ని సమాజం నిర్లక్ష్యం చేయదనడంలో నాకు ఎలాంటిసందేహంలేదు, అని ప్రధాని అన్నారు.

మనజాతి శీల సంపదనూ, నైతిక స్వభావాన్ని పటిష్టం చేయడంలో టీచర్లు నిర్వహించే పాత్రపైనే వారిసందేశం, భవిత ఆధారపడి ఉన్నదన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో దేశంలోని ఉపాధ్యాయులందరికీ ప్రధాని శుభాకాంక్షలు అంద చేశారు.

విరాళాలపై చందర్ విజ్ఞప్తి

జాతిని నిర్మించే మానవుడిని ఉపాధ్యాయుడు తీర్చిదిద్దుతాడని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ వి సి. చందర్ అన్నారు.

ఉపాధ్యాయులను గౌరవ భావంతో స్మరించి, ఉపాధ్యాయ సంక్షేమనిధికి విరివిగా విరాళాలు యివ్వాలని దేశ ప్రజలందరికీ శ్రీ చందర్ విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాద్ సెప్టెంబర్ 4

ఉపాధ్యాయుల దినోత్సవం ఉపాధ్యాయ బోధకులకు, దేశమంతటావిద్యాభివృద్ధిలో సందేహం ఉన్నవారందరికీ ఎంతో విశిష్టమయిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు. సమాజంలో ఉపాధ్యాయునికి గుడువుకి ఎల్లప్పుడూ గౌరవస్థానం ఉంది. వికసిస్తున్న తరాలవారి భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల పట్ల అపారమైన గౌరవాభిమానాలు వున్నాయి. దేశం, సమాజం విశ్వాసాలనువాడుచూరగొన్నారు. అనేక సాంఘిక ఆర్థిక మార్పులు ఏర్పడినప్పటికీ ఉపాధ్యాయులస్థానం ఈనాటికీ సమాజంలో విలక్షణమైనది. ఆయన సర్వతోముఖ సంక్షేమం మన ధ్యేయం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఈ అంశాలపై ప్రజల దృష్టిని మళ్ళించి, నవీన సంస్థలో పయనింపచేస్తారని ముఖ్యమంత్రి విశ్వాసం ప్రకటించారు

మండలి హోమా

ఉపాధ్యాయ సంక్షేమ శాఖీయ నిధి రాష్ట్రవిభాగం కార్యనిర్వాహకవర్గం అధ్యక్షునిగా, విద్యా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగా మన రాష్ట్రంలోని వివిధ రకాల ఉపాధ్యాయులందరికీ సంతోష సౌభాగ్యాలు కలగాలని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆకాంక్షించారు.

దేశ భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు నిర్వహించాల్సిన ప్రముఖ పాత్రను గూర్చి వేరే వివరించవలసిన పని లేదనీ ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించాలనీ ఆయన అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కాయశక్తులా కృషి చేస్తున్నదనీ ఇకముందు కూడా యీ కృషి కొనసాగుతుందనీ, ఆయన హామీ ఇచ్చారు ప్రభుత్వ అభిలాషమేరకు ఉపాధ్యాయులు తమ కృషిని ప్రశంసనీయంగా నిర్వహిస్తారని ఆయన విశ్వాసం ప్రకటించారు.

* బొమ్మలాట

"వ్యాపారం ఎలా సాగుతుందోయ్...దాసూ!!"

"ఈ మధ్యనూ వాల్‌పోస్టర్లు... అభిమాన చంగాలు వారూ వున్నంతవరకూ నాయాపారానికేమీ ఢోకాలేదు బాబయ్యా!!"

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
కార్యాలయము నెం VI
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు,
సికింద్రాబాదు డివిజన్

ఇ. 187/ఏఆర్ఎస్/77

టెండరు ప్రకటన

నెం. 8/జడ్ ఇ/ VI /డిబి/77-78

1. దిగువ తెల్పిన పనులకు సికింద్రాబాదు సర్దార్ పటేల్ రోడ్డులో గల హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాదు డివిజన్‌లో గల వారి కార్యాలయంలో జోనల్ ఇంజనీరుచే 22-9-1977వ తేదీవరకు టెండర్లు స్వీకరింపబడును మరియు అదే రోజున సాయంత్రం 3-30 గంటలకు తెరవబడును.

2. ప్రతి పనికెదురుగా తెల్పిన ధరావతు పైకాన్ని మున్సిపల్ ట్రెజరీలో 22-9-1977వ తేదీలోగా చెల్లించాలి మరియు సదరు రసీదును అదే రోజున కార్యాలయంలో అందజేయాలి. గెలుపొందిన టెండరుదారు వివరములో ధరావతు పైకం స్వాధీనం చేసుకొనబడును. మరియు దీనిపై ఎట్టి వడ్డీ చెల్లింపబడదు.

3. టెండర్లను సీల్డు కవర్లోనుంచి జోనల్ ఇంజనీరు VI సికింద్రాబాదు చిరునామాకు పంపాలి టెండరుదారు పేరు, పూర్తి చిరునామా మరియు పనిపేరును కవరు పైన పేర్కొనాలి

4. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరు లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకు లేదా ఇతర మంజూరీ అధికారికి గలదు

5. నూతన నిబంధనల ప్రకారం ముందుగా రిజిస్టరు కానట్టి టెండరుదార్లు రిజిస్టరైనట్లయితే టెండరుదారులు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను టెండరు డాక్యుమెంట్లు కొనేముందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తమంతట తాము రిజిస్టరు కావలయును

6. పై తెల్పిన పనికి టెండరు డాక్యుమెంట్లు ఖరీదుకు రొక్కం రసీదులతో పాటుగా 12-9-1977వ తేదీ మధ్యాహ్నం 12-30 గంటల వరకు అంగీకరింపబడును. గడువు తేదీ తరువాత స్వీకరింపబడిన దరఖాస్తులు పరిశీలింపబడవు. టెండరు షెడ్యూలు ఖరీదు వాపసు చేయబడదు. లేదా వేరొక దానికి సరిచేయబడదు టెండరు షెడ్యూలును దిగువ సంతకం చేసినవారి కార్యాలయం నుండి 19-9-1977 నుండి 21-9-1977వ తేదీవరకు ఉదయం 10-30 నుండి 5-00 గంటలవరకు పొందవచ్చును

7. టెండరుదారు డాక్యుమెంట్లలో పేర్కొనని నిబంధనను క్రొత్తగా ప్రవేశపెట్టాలనుకొంటే అతడు టెండరు పైకాన్ని సూచిస్తూ నిబంధనలు పేరేకవర్లో సంచి అందజేయాలి, ఈ కవరులో ఏమి ఉన్నదీ, ఉదా॥ టెండరు లేదా ప్రత్యేక నిబంధనలు పేర్కొనాలి దీనివల్ల టెండరును స్వీకరించే అధికారికి ముందుగా నిబంధనలను తప్పివున్న కవరులో టెండరుదారు ప్రతినిబంధనకు విడివిడిగా అయ్యే ఖర్చు వివరాలను పేర్కొనాలి. దానిలో సూచించిన ఖర్చు టెండరును ఇవాల్యుయేట్ చేయుటకుగాను లెక్కలోకి తీసుకొనబడును, ఈ పనిని అమలు పర్చే సమయంలో అతడు సూచించిన మొత్తం కంటే ఎక్కువైనచో సదరు పైకం లేదా ఖర్చు అతనికి చెల్లింపబడే బిల్లులో పరిచేయబడును. ప్రత్యామ్నాయంగా టెండరుదారు తమ రేట్లను టెండరు నోటీసులో పేర్కొనాలి మరియు తాము పేర్కొన్న నిబంధన/నిబంధనలను అంగీకరించుటకుగాను ఈ డిపార్ట్‌మెంట్‌కు ఎంత రిబేటు అవసరం చేస్తున్నదీ విడిగా సీల్డుకవరో వుంచాలి. అట్టి వివరణలు లేదా అర్థిక అసెస్‌మెంట్ లేనిపక్షంలో టెండరు అసంపూర్తిగా భావింపబడి తిరస్కరింపబడును.

క్ర. సం.	పని పేరు	ధరావతు పైకం రూ.	టెండర్ డాక్యుమెంటు ఖరీదు రూ.	పూర్తి చేయుటకు గడువు
1.	సికిందరాబాద్ ఎంఎహెచ్ స్టోర్సుకు 10 గేజ్ X 10 గేజ్ వెల్డెడ్ మెష్ సరఫరా (తిరిగి పిలుపు)	1,250-00	10-30	ఒక నెల
2.	సికిందరాబాద్ వార్డు నెం. 6లో న్యూబోయిగూడాలో పని పరచాలకు ప్రత్యేక రిపేర్లు.	995-00	10-30	రెండునెలలు
3.	సికిందరాబాద్ వార్డు నెం. 5 లో జీరాలో ఇంటి నెం. 5-2-204 ఎదుటగా జీరా క్లబ్ వెనుక అంతస్థులం మరియు పార్కుకు మెరుగుదలలు.	700-00	10-30	ఒక నెల
4.	సికిందరాబాద్ చిలకలగూడాలో పోండీ కాంపౌండ్ దగ్గర అస్ఫాల్ట్ రోడ్డు వేయుట.	650-00	10-30	ఒక నెల
5.	వార్డు నెం. 5లో అలంకార్ టాకీస్ మందు పుట్‌పాత్‌పై అస్ఫాల్ట్ పేవ్‌మెంట్ వేయుట.	200-00	10-30	ఒక నెల
6.	కింది ఐస్తీలో ఇ. నెం. 11-2-425/6 వరకు ఇంటి నెం. 11-2-424 వరకు అస్ఫాల్ట్ రోడ్డు వేయుట.	400-00	10-30	ఒక నెల
7.	జతకమ్మటంలో సెంట్రిక్ ట్యాంక్ దగ్గర ప్రస్తుతం గల మేన్ హోల్ వరకు ఇంటి నెం. 12-5-32 నుండి కొత్త పైపులాంచి సివీర్ వేయుట.	500-00	10-30	రెండునెలలు
8.	సికిందరాబాద్ మేడిపావి వద్ద ఇంటి నెం. 12-10-415/25 నుండి 12-10-336/17/9 వరకు బి.టి. రోడ్డు వేయుట.	575-00	10-30	ఒక నెల
9.	సికిందరాబాద్ సీతాఫల్‌మండిలో మేడిపావివద్ద ఇంటి నెం 12-10-336/17/ఎ నుండి ఇంటి నెం. 12-10-336/17/8 వరకు బి.టి. రోడ్డు వేయుట.	530-00	10-30	ఒక నెల
10.	సికిందరాబాద్‌లో వార్డు నెం. 6 గాంధీనగర్‌లో ఇంటి నెం. 6-6-453 వద్ద అస్ఫాల్ట్ రోడ్డు వేయుట.	675.00	10-30	ఒక నెల
11.	సికిందరాబాద్ ఎం.సి.హెచ్ స్టోర్సుకు బ్రిటిష్ ఆయిల్ పెయింట్ల సరఫరా.	225-00	10-30	ఒక నెల
12.	సికిందరాబాద్‌లో చిలకలగూడాలో ఇంటి నెం. 11-2-202 నుండి 11-2-297 వరకు ప్రస్తుతంగల బి.టి. రోడ్డుపై అస్ఫాల్ట్ రికార్పెటింగ్ (తిరిగి పిలుపు)	53-00	10-30	ఒక నెల
13.	జేగంపేట రోడ్డులో కొయ్య బుల్లీస్‌లో వెల్డెడ్ మెష్‌ట్రీ గార్డుల ఫ్యాబ్రికేటింగ్	75-00	10-30	ఒక నెల
14.	మిస్టర్ రోడ్డులో వెల్డెడ్ మెష్ ట్రీ గార్డుల ఫ్యాబ్రికేటింగ్	75-00	10-30	ఒక నెల
15.	సికిందరాబాద్ నల్లగుట్ట బారికా పాఠశాల దగ్గర 6" మందం మెటల్ రోడ్డు వేయుట.	45-00	10-30	ఒక నెల
16	సికిందరాబాద్ న్యూబోయిగూడాలో 'టవర్ ఆఫ్ సైలెన్స్' వద్ద 6" మందం మెటల్ రోడ్డు వేయుట.	48-00	10-30	ఒక నెల
17.	సికిందరాబాద్ పద్మారావునగర్‌లో ఇంటి నెం. 6-1-99 వద్ద లేన్‌లో మెటల్ రోడ్డు వేయుట.	100-00	10-30	ఒక నెల
18.	సికింద్రాబాద్ సుభాస్‌రోడ్డులో ఫుట్‌పాత్‌పై బహిరంగ ప్రదేశంలో అస్ఫాల్ట్ పేవ్‌మెంట్.	178-00	10-30	ఒక నెల
19.	సికింద్రాబాద్ న్యూబోయిగూడాలో పని వదరాల బీఫ్ సెక్షన్‌వద్ద సగం బన్ను పాటపంగల ఎలక్ట్రిక్ హాయిస్ట్ స్థాపన.	175-00	10-30	ఒక నెల
20.	న్యూబోయిగూడాలో ప్రస్తుతం గల అజస్టలంలో ఎం. ఎస్ రైలింగ్.	288-00	10-30	ఒక నెల
21.	సికిందరాబాద్ న్యూబోయిగూడాలో స్వీపర్ల క్వార్టర్ల మెయింటనెన్స్.	225-00	10-30	ఒక నెల
22.	సికింద్రాబాద్ న్యూబోయిగూడాలో ఇంటి నెం. 6-4-481 నుండి కృష్ణనగర్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు మెటల్ రోడ్డు వేయుట.	75-00	10-30	ఒక నెల
23.	సికింద్రాబాద్ ఆర్మీ జనరల్ మార్కెటులో ధర్మకాంటాకు గది నిర్మాణం.	88-00	10-30	ఒక నెల
24.	సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డులో ట్రాఫిక్ ఐలెండ్ నిర్మాణం.	55-00	10-30	ఒక నెల
25.	సికింద్రాబాద్ మహాత్మాగాంధీ రోడ్డుపై సికింద్రాబాద్ బోట్‌క్లబ్‌వద్ద ట్రాఫిక్ ఐలెండ్ నిర్మాణం.	40-00	10-30	ఒక నెల
26.	రాష్ట్రపతిరోడ్‌పై పోలీస్ స్టేషన్ వద్ద ట్రాఫిక్ ఐలెండ్ నిర్మాణం.	48-00	10-30	ఒక నెల
27.	సికింద్రాబాద్ వరోజినీదేవి రోడ్డులో మాంటిస్ రెస్టారెంట్ దగ్గర పార్కులేన్ క్రాస్ రోడ్డు వద్ద గల ట్రాఫిక్ ఐలెండ్ నిర్మాణం.	74-00	10-30	ఒక నెల
28.	సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డు (సంపు హౌస్‌దగ్గర) మహాత్మాగాంధీ రోడ్డు క్రాసింగ్‌రోడ్డువద్ద ట్రాఫిక్ ఐలెండ్ నిర్మాణం.	125-00	10-30	ఒక నెల
29.	సికింద్రాబాద్ న్యూబోయిగూడాలో మదన్ మరియు బీఫ్ స్టాల్స్ మెయింటనెన్స్.	218-00	10-30	ఒక నెల
30.	సికింద్రాబాద్‌లో వివిధ పాఠ్యశాలకోసం కావలసిన నరికరాల సరఫరా.	75-00	10-30	15రోజులు
31.	సికింద్రాబాద్ ఆలిఫెంట్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఐలెండ్ నిర్మాణం.	40-00	10-30	ఒక నెల

పి. కృష్ణమూర్తి
జోనల్ ఇంజనీరు, జోన్ VI
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.
సికింద్రాబాద్ డివిజన్.

ఉస్మానియా యూనివర్శిటీ, హైద్రాబాద్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్

అడ్మిషన్ నోటీసు 1977-78

1. ఉస్మానియా యూనివర్శిటీ మూడేళ్ళ బి.ఏ. బి.కాం. డిగ్రీ కరస్పాండెన్స్ కోర్సులను ఇంగ్లీషు మీడియంలో ప్రవేశపెట్టింది నీటికి అడ్మిషన్లు జరుగుచున్నవి. ఈకోర్సులలో చేరేవారికి వయఃపరిమితి నిబంధన లేదు. భారతదేశములో ఏ ప్రాంతం వారికైనా అడ్మిషన్ ఇస్తారు. పియుసి గాని ఇంటర్మీడియట్‌గాని ప్యాసై ఇండియా రెగ్యులర్ ఉస్మానియా యూనివర్శిటీ అనుబంధ కళాశాలలోపలె పాఠ్యాంశాలు, యూనివర్శిటీ పబ్లిక్ పరీక్షలు. డిగ్రీలు వస్తాయి.

2. ఉస్మానియా యూనివర్శిటికి చెందినట్టి బి.ఏ బి.యస్సీ, బి.కాం. పార్టు I పరీక్షలో ప్యాసై చదువు ముగించినవారికి ప్రత్యేకమైన సౌకర్యమున్నది. వారు బి.ఏ గాని బి.కాం. గాని పార్టు II గ్రూప్ చదువుకు అడ్మిషన్ పొందవచ్చు వారు మరల లాంగ్వేజీ పరీక్షలు వ్రాయనవసరములేదు.

3. దరఖాస్తుతో అడ్మిషనుకు అవుదు తేదీ 9-9-77 అ విదవ రూ. 5/- అదనపు రుసుము (Late fee) చెల్లించిన 10-9-77 వరకు అడ్మిషన్ పొందవచ్చు ఆలస్యవాత అయినచో రూ. 10/- అదనపు రుసుము చెల్లించిన 9-10-77 వరకు అడ్మిషన్ పొందవచ్చు.

4. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములకు, డైరెక్టర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్, ఉస్మానియా యూనివర్శిటీ, హైద్రాబాద్-500007 వారికి 5 రూపాయలకు (అయిదు రూపాయలు ఒక డ్యాంకు డ్రాఫ్టు. హైద్రాబాద్‌లో ఏదైనా జాతీయంచేసిన బ్యాంకుదైనగాని, ఆంధ్రా బ్యాంకుదైనగాని తీసుకొని 11 X 4 సైజు మిలర్ల కవరుపై సొంత చిరునామా వ్రాసి రూ. 1-30 స్టాంపులను అతికించి పంపవలెను

5. ఏవైనా వివరాలు తెలుసుకొనవలసినచో పైన చెప్పిన అడ్రసుకు సొంత చిరునామా వ్రాసి స్టాంపులు అతికించిన కవరు జతపరిచిన తెలుసుకొనవచ్చును.

ఆర్. కృష్ణమూర్తి,
డైరెక్టర్.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు ప్రకటన

1-9-77 నుండి 30-6-1978 వరకు దిగువ తెల్పిన సెక్షన్లపై సికింద్రాబాదు కన్‌స్ట్రక్షన్ డివిజన్‌పై వీజీనగర్ మరియు నల్గొండ మధ్య వివిధ సెక్షన్లపై ఒక్కొక్కటి రు. 3,00,000/- మరియు రు 50,000/ ల ఖరీదుగల స్వల్పపనులకు మరియు మెటీరియల్ సరఫరాకు వార్షిక సెక్షన్ కాంట్రాక్టుకు 24-9-1977 తేదీ మధ్యాహ్నం 15.00 గంటల వరకు పర్సంటేజి బేసిస్‌పై సీల్డు టెండర్లు దిగువ సంతకం చేసినవారిచే ఆహ్వానింపబడుచున్నవి.

క్ర. సం.	పని	అంచనా విలువ	ధరావతు పైకం	టెండర్ డాక్యుమెంటు ఖరీదు	మొత్తం ధరావతు పైకం
		రు	రు	రు	రు
1.	బిఎన్-ఎస్ డి కె డి/ రైల్వే లైనుపై వీజీనగర్ మరియు నల్లగొండ మధ్య స్వల్ప పనుల నిర్వహణ.	3,00,000	7125/-	375/-	7500/-
2.	బి ఎన్-ఎస్ డి కె డి రైల్వే లైనుపై వీజీనగర్ మరియు నల్గొండ మధ్య మెటీరియల్స్ సరఫరా.	50,000/-	1125/-	125/-	1250/-

గమనిక :- పైన తెల్పిన ప్రతి రెండు బిడ్డలకు విడి టెండరును పంపాలి.

1. 1970 సంవత్సరపు దక్షిణ మధ్య రైల్వే స్టాండర్డ్ రేట్ల షెడ్యూలు (ప్రింటెడ్) ప్రకారం పనులపైన ఎక్సైజ్ వర్సంటేజి రేట్లను టెండరుదారు పేర్కొనాలి
2. దిగువ సంతకం చేసినవారి కార్యాలయం నుండి నిర్ణీత టెండర్లను సెట్ ఒకటికి రు 10/- లు (పది రూపాయలు మాత్రమే) రొక్కంగా చెల్లించి 23-9-77 తేదీ వరకు స్వయంగానూ మరియు 19-9-77 తేది వరకు సెట్ ఒకటికి రు 15/-లు చెల్లించి పోస్టు ద్వారా పొందవచ్చును.
3. మనియార్డరుతోబాటుగా రిక్విజిషన్ పంపిన టెండరు ఫారాలు పోస్టుద్వారా 19-9-77 తేదీ 15.00 గంటల వరకు పంపబడును మరియు తదుపరి 23-9-77తేదీ 17.00 గంటల వరకు స్వయంగా పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదుకుగాను చెల్లించిన పైకం వాపసు ఇవ్వబడదు.
4. టెండరు ఫారాలు మార్చబడవు.
5. ధరావతు పైకం వెంట పంపిన టెండర్లు పూర్తిగా తిరస్కరింపబడును.
6. టెండర్లు 24-9-77వ తేదీన 15.30 గంటలకు దిగువ సంతకం చేసినవారిచే తెరువబడును. టెండర్లను తెరిచే సమయంలో హాజరుకావాలనుకొనే టెండరుదార్లు ఆచరంగా చేయవచ్చును.

DEN(C)BN-NDKD/SC Pub-235/77-78

పి. కృష్ణమూర్తి
జోనల్ ఇంజనీరు, జోన్ VI
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.
సికింద్రాబాద్ డివిజన్.

8న నగరంలోని కొన్నిప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 4

బంజారా నీటి టాంకు పంపు గదిలో ఎలక్ట్రిక్ మీటరును అమర్చే పనిని ఈనెల 8వ తేదీన చేపట్టుతారు. అందువల్ల 8వ తేదీ ఉదయం 9 గంటల నుండి 9వ తేదీ తెల్లవారుజాము నాలుగు గంటల వరకూ ఈ దిగువ ప్రాంతాలకు మంచినీటి సరఫరా ఉండదని. ప్రజలు నీరు నిలువచేసుకోవాలని హైదరాబాద్ వాటర్ వర్క్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1 నుండి 14 వరకు 12 13 నెంబరు రోడ్లు మినహాయించి ప్రేమ్‌నగర్, ఎన్.టి. గార్డన్‌లో కొంతభాగం వింతంబస్తీ, మాసాబ్‌ట్యాంక్ ఉత్తర ప్రాంతం, ఆనంద్‌నగర్ కాలనీ, సద్భావనీనగర్ కాలనీ, వెంకటరమణ కాలనీ, ఎర్రమంజిల్ కాలనీ, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, సోమాజీగూడా, బేగంపేట రైల్వే క్రాసింగ్స్ వరకు. అమీర్‌పేట యెల్లారెడ్డిగూడా. యూనివర్శిటీ పోలీస్ లైన్, ఎల్ ఐ సి కాలనీ, ఎజి ఆఫీస్ కాలనీ పండితరెడ్డినగర్, వెంగళరావునగర్, టి.బి. హాస్పిటల్, మెంటల్ హాస్పిటల్, సుందర్‌నగర్, ఎర్రగడ్డ

జాతీయాభివృద్ధి బాండ్లు విడుదల

హైదరాబాద్ సెప్టెంబర్ 4

10 రూపాయలు, 100 రూపాయలు, 500 రూపాయిలలో జాతీయాభివృద్ధి బాండులను, తపాలా కార్యాలయాలు, జాతీయ బ్యాంకులు జారీచేస్తాయి. ఐదేళ్ళ తర్వాత బాండులను నగదుగా మార్చుకొనవచ్చు. 100 రూపాయిలబాండు పదికాలపరిమితిముగిసిన తర్వాత 165 రూపాయలు వస్తాయి.

బాండ్లు కొనదలచినవారు పెట్టుకొనవలసిన దరఖాస్తు పారమును దేశంలోని అన్ని ప్రధాన వార్తా పత్రికలలో ప్రకటిస్తున్నారు.

మహబూబాబాద్ దుర్భిక్షప్రాంతంగా ప్రకటనకు వినతి

వరంగల్ సెప్టెంబర్ 4

మహబూబాబాదు తాలూకాను అనావృష్టి పీడిత ప్రాంతంగా ప్రకటించి, దుర్భిక్ష నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ మహబూబాబాద్ పంచాయతి సమితి సర్వ సభ్య సమావేశంలో నిన్న ఒకతీర్మానాన్ని ఆమోదించారు.

సమావేశంలో విద్యుచ్ఛక్తి సరఫరా, వ్యవసాయం తదితర సమస్యల గురించి చర్చించారు. తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరా హెచ్చించునై మరిన్ని కనెక్షన్లు ఇవ్వాలని, వచ్చే వంటకాలకు నికి సంతరణతో తున్న విత్తనాలు సంపిణీ చేయాలని కూడా సమావేశంలో కోరారు.

పారిశ్రామికాభివృద్ధి రేటు రెండుశాతం తగ్గే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

కేంద్ర ప్రభుత్వపు నూతన పారిశ్రామిక విధానాన్ని అవలంబించిన పదిహేనుకి చేపట్ట పలపిన కార్యక్రమాలు. అనుసరించ వలసిన మార్గాలు సాధనలపై కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ రేపటి నుండి నాలుగు రోజుల పాటు ఇక్కడి రాష్ట్రాల పరిశ్రమల మంత్రులతో చర్చలు జరుపుతారు సదీక్కడి విలేకరుల గోష్ఠిలో ఆయన ఈ సంగతులు చెప్పారు.

ప్రాంతాలవారీగా ఆయన ఈ చర్చలు జరుపుతారు. రేపు తూర్పు ప్రాంతమైన ఎస్సెమ్ బెంగాల్, ఒరిస్సా, రాష్ట్రాల పరిశ్రమల మంత్రులు శ్రీ ఫెర్నాండెజ్‌ను కలుసుకొంటారు. అరవ తేదీనాడు దక్షిణప్రాంతమైన తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల పరిశ్రమల మంత్రులతో ఆయన సమావేశమౌతారు. ఉత్తర ప్రాంతమైన జమ్మూ - కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కేంద్ర పాలిత ప్రాంతాలైన చండీగఢ్, ఢిల్లీ పరిశ్రమల మంత్రులతో ఏడవ తేదీన, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా పరిశ్రమల మంత్రులతో ఎనిమిదవ తేదీన ఆయన చర్చలు జరుపుతారు

ఈ సమావేశం చర్చపియాంశాల జాబితా ప్రకారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో పరిశ్రమల పాత్ర. సప్తాహంలోనడుస్తున్న పరిశ్రమలు. మూతబడిన పరిశ్రమల ఆర్థికస్థితి మెరుగుకు అనుసరించవలసిన పద్ధతులగురించి చర్చిస్తారని తెలుస్తున్నది

ప్రస్తుతి ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామికాభివృద్ధి రేటు గత ఏడాది 10 శాతం కాగా ఈ ఏడాది ఎనిమిదిశాతం దాకా ఉండగలదని భావిస్తున్నట్లు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చెప్పారు.

కొన్ని ప్రాంతాలు మినహాయిస్తే దేశంలో పారిశ్రామిక సంబంధాలు, పారిశ్రామిక వాతావరణం సక్రమంగానే ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఎల్లెడలా కార్మిక అశాంతి ప్రబలుతున్నదన్న ప్రచారంలో యథార్థంలేదని, వాస్తవాలను వక్రీకరించి ఈరకంగా ప్రచారం సాగిస్తున్నారని ఆయన చెప్పారు. గత నెలలో విద్యుచ్ఛక్తి పరిస్థితికూడ మెరుగు చెందినదని, వచ్చే రెండుమూడు నెలలలో పరిస్థితి మరింత మెరుగు చెందగలదని ఆయన చెప్పారు.

ప్రభుత్వరంగ సంస్థలు ప్రస్తుత ఏడాదికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగల పనిమీద శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తెలియచేశారు.

ఇంజనీరింగ్ పరిశ్రమల ఉత్పత్తి గణనీయంగా పెరిగినదని, ఇంజనీరింగ్ పరిశ్రమలో మొత్తం ఉత్పత్తి పెరుగుదల తొమ్మిది శాతందాకా చేరింది.

కోకాకోలాకు తాత్కాలిక లైసెన్సు ప్రసక్తి లేదని వెల్లడి

విదేశీ సంస్థలు యాజమాన్యంలోగల సంస్థలనట్లు ప్రభుత్వ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. కోకాకోలా తాత్కాలికంగా కూడా లైసెన్సు ఇచ్చే ప్రసక్తి లేనేలేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో తరచు రెండో అభిప్రాయం లేనేలేదని కూడా ఆయన కచ్చితంగా చెప్పారు.

ఒకటి రెండు వాగ్దానాల్లో "77" పాసియం విక్రయం

క్రొత్త స్వదేశీ పానీయం "77"ను కొలదివారాల్లో మార్కెట్టుకు విడుదల చేస్తారని ఆయన చెప్పారు

కోకాకోలా పానీయం వపాలో ఒకవాడు "77" పానీయాన్ని సిసాల్లో నింపడానికి అంగీకరించారని శ్రీ ఫెర్నాండెజ్ తెలియ చేశారు.

బంగ్లాదేశ్‌లో అణు విద్యుత్ కేంద్రం నెలకొల్పే ప్రతిపాదన

ఢాకా, సెప్టెంబర్ 4

రూప్‌పూర్‌లో 250 మెగావాట్ల అంత అణు విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పే ప్రతిపాదనను పరిశీలించే కార్యక్రమాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆమోదించింది.

సంవత్సర కాలంలో ప్రైంచి సంస్థ ఈ పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేస్తుంది మొదటి దశలో 125 మెగావాట్ల అణు రియాక్టరను రెండవ దశలో ఇంతే శక్తిగల మరో రియాక్టర్‌ను నెలకొల్పుతారు.

బొకారో బారాహియా కాల్పులపై దర్యాప్తు కమిషన్లు

పాట్నా, సెప్టెంబర్ 4

బొకారో, బారాహియాలో ఇటీవల జరిగిన పోలీస్ కాల్పులపై దర్యాప్తు జరుపడానికి రెండు వేర్వేరు కమిషన్లను బీహార్ ప్రభుత్వం నియమించింది.

పాట్నా హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ ఆర్ జె. బహదూర్ బారాహియా సంఘటనను, బొకారో సంఘటనను పాట్నా హైకోర్టు మరో రిటైర్డు జడ్జి శ్రీ రామరతన్ దర్యాప్తు జరుపుతారు.

భూమి కంపించగా పదిమంది గని కార్మికుల మృతి

జోహాన్స్‌బర్గ్ సెప్టెంబర్, 4

దక్షిణఆఫ్రికాలోని రెండుబంగారు గనుల వద్ద భూమి కంపించి గుట్టలుకూలి పడటం వల్ల 10 మంది గనికార్మికులు చనిపోయారు. మరో 25 మంది జాడ తప్పిపడం లేదు.

జాడ తెలియని కార్మికులను సహాయక బృందాలు వెదుకుతున్నాయి. కార్లెటన్‌విలెవద్ద గల గని నుండి 8 మంది ఆఫ్రికన్ కార్మికుల శవాలను వెలికి తీశారు.

గోధుమ ఉత్పత్తి ఐదుకోట్ల టన్నులకు పెంచేఅవకాశం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4

ఉత్పత్తికి పంపిందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా వినియోగించుకున్న పక్షంలో, దేశంలో సాలీన గోధుమ ఉత్పత్తిని ఇప్పటి 25కోట్ల 80లక్షల టన్నుల నుండి 5కోట్ల టన్నులకు పెంచవచ్చునని, మెక్సికోలోని అంతర్జాతీయ జొన్న, గోధుమ పంట మెరుగుదల కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. జి. పండర్‌సన్ సూచించారు. గోధుమపై విపులంగా పేరుగాంచిన డాక్టర్ ఏండర్‌సన్, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ నార్మన్ బొర్లాగ్‌తోపరిశోధన కార్యక్రమాల సహాయకుడుగా ఉన్నారు.

ఇటీవల ఇక్కడ జరిగిన 16వ అఖిల భారత గోధుమ పరిశోధకుల సదస్సునకు ఆయన హాజరయ్యారు. గత 12 ఏళ్ళలో భారతదేశంలో గోధుమలఉత్పత్తి రెట్టింపు అయినప్పటికీ, మరింత అధికంగా గోధుమ పండించే అవకాశాలను వినియోగించుకోలేదని ఆయన అభిప్రాయపడ్డారు. అవసరానికి మించి ఆహార ధాన్యాలు ఉన్నప్పటికీ, ఆహారోత్పత్తికి జరిగే కృషిలో అంసత్వానికి కారణాలు తూడదనీ, ఎందుకంటే, ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులవల్ల పంట దెబ్బతిని, అవసరానికి వాడుకునే నిమిత్తం నిల్వచేసి ఉంచుకొన్న ఆహార ధాన్యాలుకూడా చాలవు పరిస్థితి ఏర్పడవచ్చునని ఆయన హెచ్చరించారు.

భారతదేశంలో గోధుమ పండించే భూములలో అధికభాగంలో వస్తు ధాన్యాలు పండిస్తున్నారనీ ఆ భూములలో వస్తు ధాన్యాల దిగుబడి హెచ్చుగా ఉండడమే దీనికికారణమనీ ఆయనచెప్పారు. గోధుమ పండే భూమిలో బాలాభాగం వస్తుధాన్యాల పంటకు వినియోగించడాన్ని నివారించే నిమిత్తం, కావలసినన్ని వస్తు ధాన్యాలను సహజంగా అని పండే భూములలో పండించడానికి వీలుగా, అధిక దిగుబడి వస్తు ధాన్యాల పంగడాలను రూపొందించడానికి విస్తృత పరిశోధనలు జరుగవలసి ఉన్నదని ఆయన సూచించారు.

గోధుమ అధికోత్పత్తికి దోహదంచేసిన భారత గోధుమ నిపుణులను, రైతులను, అనువైన ప్రభుత్వ విధానాలను డాక్టర్ ఏండర్‌సన్ అభినందించారు.

హష్మత్‌పేట గ్రామ సర్పంచ్ తొలగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, సెప్టెంబర్ 4

రాజేంద్రనగర్ బ్లాక్‌లోని హష్మత్‌పేట గ్రామ పంచాయతీ సర్పంచ్ టి. లక్ష్మి నారాయణ్‌ను సర్పంచ్ పదవి నుండితొలగించారు. ఈ నెల 26 తేదీ నుండి ఈ ఉత్తర్వు అమలులోనికి వస్తుంది. గ్రామపంచాయతీ సర్పంచ్‌కు పదవీ బాధ్యతలు అప్పగించవలసినదిగాకూడా ఆదేశించడం జరిగింది.

ఇండియా సహాయ వైఖరికి అఫ్ఘానిస్తాన్ ప్రశంస

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

విశ్వాసం, పరస్పరావగాహన, ఒకరి ఆంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం కల్పించుకోకపోవడం, పరస్పర సహకారం ప్రాతిపదికగా భారత ఉపఖండంలో శాంతి సుస్థిరతలను నెలకొల్పవలసిన అవసరమెంతో ఉన్నదని ఇండియా-అఫ్ఘానిస్తాన్ దేశాలు పక్కాణించాయి.

ద్వైపాక్షిక, అంతర్జాతీయ సమస్యలన్నింటిపైన ఈ రెండు దేశాల విదేశాంగ మంత్రులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అఫ్ఘానిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ వహీద్ అబ్దుల్లా గత రాత్రి కాబూల్‌లో మన విదేశాంగమంత్రి శ్రీ ఎ. బి. వాజపేయికిచ్చిన విందు సందర్భంగా అనాదినుండీ ఈ ఇరుదేశాల మధ్యగల మైత్రి బంధాల విషయం ప్రస్తావనకు వచ్చింది. ఇటీవలి కాలంలో ఈ బంధాలు మరింత గట్టిపడ్డాయని ఇరువురు నాయకులు పేర్కొన్నారు.

ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక తదితర రంగాలలో అఫ్ఘానిస్తాన్‌కు ఇండియా అందజేస్తున్న సహాయాన్ని శ్రీ వహీద్ అబ్దుల్లా ప్రశంసిస్తూ, ఇండియాలో పంపాదాలు అఫ్ఘానిస్తాన్ ప్రత్యేకమైన ప్రాముఖ్యత విస్తుందని అన్నారు.

అంతకుముందు ఇరుదేశాల ప్రతినిధి వర్గాల మధ్య ద్వైపాక్షిక, అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిగాయి. అలీనోద్యమ సిద్ధాంతంవల్ల తమ దేశానికి గల విశ్వాసాన్ని శ్రీ అబ్దుల్లా పునరుద్ఘాటించారు.

అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ఈసారి వచ్చేఏడాది కాబూల్‌లో జరుగుతుంది. అఫ్ఘానిస్తాన్ అలీనోద్య

ప్రభుత్వ నృత్య కళాశాలలు: "రాజీవి" విమర్శకు జవాబు

ఈ మధ్య ఆంధ్రభూమి పత్రిక ద్వారా శ్రీ తరుణికి శ్రీ రాజీవికి జరుగుతున్న వాదోపవాదాలు చాలా ఆసక్తిగా చదువుతూ వచ్చాను కళాకారులకో కూడదనుకున్నా శ్రీ రాజీవి ప్రభుత్వ కాలేజీ నాట్యాచార్యుల మీద ఆరోపించిన ఆరోపణలతో తప్పనిసరిగా ప్రభుత్వ నృత్య కళాశాల ఉద్యోగిగా, నాలుగు వాక్యాలు వ్రాయడం నా కనీస ధర్మం.

"నేటి తెలుగు నాట్యరంగంలో బూటకపు విలువల తాండవం" పేరిట శ్రీ తరణి వ్రాసిన వ్యాసంలో ఈ రోజుల్లో 'నృత్యకళ' రూపేణా జరుగుతున్న కొన్ని అనాచారాలను నగ్న

డె. ఉమామహేశ్వరి

సత్యాలను చక్కగా వివరీకరించారు ఎవరూ వ్యక్తిగతంగా తీసుకోకుండా వుంటే ఆ వ్యాసం కళాకారులకు కళాప్రియులకు కనువిప్పు కలిగిస్తుందనే చెప్పవచ్చు. ఆయన చెప్పినట్టు యేళ్ళో హంగులు, అండదండలు, అదృష్టం వుంటేనేగాని యే నృత్య విద్యార్థినీ నర్తకిగారాణించదు. ధరలు అకాశాన్ని అంటుతూంటే, రోజే గడవడం కష్టంగా వుంది. అనేక రకాలైన గడ్డుపరిస్థితులతో సతమతమవుతున్న క్రింది తరగతి, మధ్య తరగతి కుటుంబాలలో జన్మించిన చాలా బాలికలకు, ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడి వున్న 'నృత్యం' అభ్యసించడం యేరీతి సాధ్యమో ఆలోచించండి అటువంటి గణనకుమన్మాన్ని ప్రజల అరిచేతులలోకి మా ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలలు అందిస్తున్నాయి.

"ప్రభుత్వ కాలేజీలో నాట్యాచార్యులు మాత్రం చేస్తున్న పేలు ఏమిటీ" అన్న ఆలోచనలో అర్థం యేమిటీ: అంటే తక్కిన సంస్థలు కూడా అటువంటి స్థితిలోనే వున్నవనా: "అరంగేట్రం" పేరిట పాదరసపు నుండి పట్టుకొలువా వరకు, పట్టుచీరల నుండి సగల నాణ్యాల వరకు విద్యార్థులను పీడించక, కేవలం విద్యార్థుల పరీక్షలో ఉత్తీర్ణులు కావడమే ధ్యేయంగా పెట్టుకొని. నృత్యం నేర్పించడం వేరుమా: విద్యార్థులను డిప్లొమా వంటి ప్రమాణ పత్రాలతో వ్యక్తిగా తీర్చి దిద్ది, దేశంలో యే మూలనైనా వాలుగు రాళ్ళు సంపాదించుకొని, నృత్యాన్ని కేవలం కళగానే కాకుండా వృత్తి దక్కంగా కూడా స్వీకరించతగిన అవకాశాలు కల్పించడం అన్యాయమా: 'కళ కచ్చేరీలు చేయడానికేనా' అని ఒక మారు అంటూ శ్రీ రాజీవి స్వైపేటు గురువుల వద్ద నేర్చుకున్న వారిలో యేకొద్ది మందైనా ప్రకారంగా కైనటువంటి ప్రదర్శనలను యిచ్చి రాణిస్తున్నారు కాని ప్రభుత్వ నృత్య కళాశాలలో నేర్చుకున్న విద్యార్థులలో నూటికి ఒక్కడు కూడా బహిరంగ ప్రదర్శనలు యిచ్చి ప్రజలను రంజింప చేయలేక పోతున్నాడు" అని వ్యాఖ్య వినడంలో అంతరార్థం యేమిటో: మా కళాశాల విద్యార్థులెందరో నృత్య ప్రదర్శనకు కావలసిన కనీసపు హంగు అనైనా అమర్చుకోలేని అనహాయులు ఒక సంవత్సరం మాత్రంగా ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారు యిస్తున్న ఉపకార వేతనాల వలితంగా కొంత మంది నృత్య విద్యార్థులు చాలా సహాయాన్ని పొందారనే చెప్పవచ్చు ఈ విషయంలో వారు చేస్తున్నకృషి యెంతైనా శ్లాఘనీయం అంతే కాకుండా వృద్ధిలోకి వస్తున్న కళాకారులను ప్రోత్సహించడం కూడా యెంతో సంతోషించదగిన విషయం మా విద్యార్థులు ఎన్నటికీ వారికి ఋణగ్రస్తులే.

ప్రభుత్వం కళకు చేస్తున్న సేవను వివరిస్తూ, అందులో పనిచేసే అధ్యాపకులను నిందించడం రాజీవి గారికి వృత్యకళపట్ల యెంత అభిమానం వున్నదో వ్యక్తపరుస్తున్నది. రాజీవి గారికి వ్యక్తి పరంగా వున్న అసంతృప్తిని. ప్రభుత్వానికి అంటగట్టడం అసమంజసం, పదిమందికి శిక్షణ కావడం సులభంకాని ఒకరికి గురువు కావడం చాలా కష్టం. కళలన్నిటిలోను నృత్యం నేర్పడం చాలా క్లిష్టతో కూడిన పని విద్యార్థి అంగ విన్యాసాన్ని, ముఖ కవళికను ముద్రలను గమనించాలి, ఇదొక్కటే కాదు. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో వ్యక్తిగతమైన పాఠంయేవరికీ నేర్పరు, నియమిత కాలంలో వివిధ స్థాయిలో మేధాశక్తి గలిగిన పదిమందికి మించిన వారికి ఒకేసారి పాఠం నేర్పడం యెంత కష్టమో ఆలోచించండి, ఒక విధంగా చూస్తే ఆ కళాశాలలలో పని చేసేవారు, నేర్చుకునే వారు కూడా కొన్ని విబంధనలకు లోబడి వుండవలసి వుంటుంది. ఎరీక్షదృష్ట్యా నేర్పబడే విద్య అది ప్రభుత్వానికి కావలసినది పరీక్ష పరిశాలా, సంప్రదాయ సిద్ధమైన నృత్య శిక్షణ.

నృత్యాన్ని నేర్పే గురువులకు కూడా కొన్ని అర్హతలు వున్నాయి. శాస్త్రం, సంగీతం లయ, నేర్పు, ఓర్పు, అవినయం నృత్తం మొదలైనవి చేసి చూపించి నేర్పించ గలిగే సామర్థ్యమూను ఈ సందర్భంలో చెప్పవలసిన ముఖ్య విషయం: ఒక నృత్యకళావిద్యార్థిని నర్తకిగా మాత్రం రాణించాలంటే కావలసినది సర్టిఫికెటు కాదు. డిప్లొమా అంతకంటే కాదు. తక్కువని కీర్తి సౌష్ఠవం మంచిలయజ్ఞానం. నరిదైన గురువు పంచి శిక్షణ అన్నిటినీ మించి నర్తకిగా, ఒక కళాసేత్రిగా పైకి రావాలన్న తపన, సాధన దీక్ష ఇన్ని చేకూరడం అరుదు కనుకనే మన దేశంలో నర్తకీ మణులు వేళ్ళ లెక్కల్లో వున్నారు.

మాకళాశాలలో శిక్షణపొందినవిమా నృత్య, నాటక, కళాకారులలో పైకి వచ్చిన, వస్తున్న విద్యార్థులు యెంతో మంది వున్నారు. అంతే కాకుండా అనేక పాఠశాలలలో నృత్య శిక్షణను యిస్తూ తమ డిప్లొమా సర్టిఫికెట్లను సార్థకతను కల్పించుకున్న ఉపాధ్యాయినులూ వున్నారు. ఇంకో డిప్లొమా కాయితం నృత్యంలో ప్రవీణాన్ని, కొంత అర్హతని సూచిస్తుంది. కాని పాండిత్యాన్ని మాత్రం కాదు వయస్సు అనుభవమే విద్యను వృద్ధిచేస్తుంది. ఈ విషయాలను గ్రహించకుండా ప్రభుత్వ కళాశాలలు డిప్లొమాలు యిచ్చి ప్రజలలోకి వదిలేస్తున్నారన్న అభిప్రాయం దాదాపు వాస్తవమైన ప్రచారం.

ప్రభుత్వ నృత్య కళాశాలలో విద్యాబోధ చేస్తున్న నాట్యాచార్యులకి కళా లయ, సంగీత జ్ఞానములే లేనట్లుగా అపాదించారు. నాట్యాచార్యులు పాట కచ్చేరీలు చేయలేక పోవడంకాని నాట్యానికి తగినంతగా విద్యార్థుల ముందు నేర్పేటప్పుడు పాడడం అందరికీ చేతనవుతుందని నావుద్దేశం, నృత్య ప్రదర్శనలో గురువు స్థానం నిట్టవాంగమే గాని పాడుట కాదు వంపాటికి పేరెగాయకులను నియమించడం అవారం ఏ కళ, లయ, సంగీత జ్ఞానంలేని గురువులు రోజురోజుకీ కొత్త పెత్తనాలు దిద్దుకుంటున్న నృత్య కళకి కొత్త అంశాలని ఎలా అంచివ్వగలరు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని విన్నవించ చేస్తాను ఈ మధ్య మద్రాసు, బొంబాయి నగరాల నుండి పెద్ద నృత్య సంస్థలను నడుపుతున్న గురువులు మా నృత్య కళాశాలని సందర్శించడం జరిగింది వారు మా విద్యార్థిని చేత ఎదవర్ధమనే క్లిష్ట తరమైన అంశాన్ని చేయించమన్నారు. అమె నృత్యం చేస్తున్నంత సేపూ గురువులే కాకుండా వారితో వచ్చిన మృదంగ ఘట వాద్యకులు కూడా తాళము వేయడం మొదలు పెట్టారు. ఎల్లవి, అనువల్లవి అయితప్పటికి ఆరగంటపైగా ఎట్టింది. వారు ప్రయాణ సన్నాహాలలో వుండడం వల్ల అంతటితో నృత్యాన్ని ఆపుచేయించి ప్రభుత్వ నృత్యకళాశాలలో యింతటి ఉన్నత స్థాయికి చెంది పట్టభద్రయంగా వున్న నృత్యం నేర్పిస్తున్నందుకు చాలా ఆనందం కలిగిందని హృదయపూర్వకంగా చెప్పారు. తక్కిన అంశాన్ని మాడడానికి కాలవ్యవధి లేనందుకు బాధపడ్డారు. విద్యార్థులను ఆశీర్వదించారు. ఇది మాకు యెంత గర్వకారణమో ఆలోచించండి.

ఇన్ని మాటలు యెందుకు, ప్రభుత్వ నృత్య కళాశాలను విమర్శించే వారెవరైనా, నృత్య కళాశాలకు వచ్చి, అందరి లోటు పాట్లను స్వయంగాచూసి దాన్ని గురించి ప్రసంగించడం సమంజసముగాని ఏవో గాలివార్తలు ఆధారంగా, కొంతచుంది వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ సంస్థలను విరసన భావంతో చూడడం చాలా అన్యాయం ఇప్పుడైనా మించిపోయింది లేదు. ఏ సమయంలోనైనా మా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలోని నృత్య విభాగాన్ని సందర్శించి మేము నేర్పుతున్నదేమిటో గ్రహిస్తే చాలా విర్మాణాత్మకమైన విమర్శకు మేమెప్పుడూ సంసిద్ధులమే.

[2]

"ప్రభుత్వ కాలేజీల నాట్యాచార్యులు మాత్రం చేస్తున్న పేలేమిటి" అంటూ శ్రీ రాజీవి ఆంధ్రభూమిలో వ్రాసిన వ్యాసం చదివి నేను విస్తుపోయాను.

"ప్రభుత్వ నృత్య కళాశాలల్లో నాట్యాన్ని నేర్పుతున్న అధ్యాపకులలో ఎంత మందికి నాట్యానికి తగ్గట్టుగా పాడడం, తాళం వేయడం వచ్చును" అని వ్రాశారు శ్రీ రాజీవి.

మా కాలేజీల అధ్యాపకుల్లో అందరం పాట పాడగలం, దానికి తగినట్లు తాళం వేయగల్గిన వాళ్ళమే మాలో ఎవరినిచూసి ఎన్ని గవర్నమెంటు కాలేజీల అధ్యాపకులని చూసి పైపేషయాన్ని శ్రీ రాజీవి వ్యక్తపరిచారో: శ్రీ రాజీవి అలా గమనించకుండా ప్రాయటం సత్యత కాదని విజ్ఞప్తి చేస్తున్నాను

ఇక ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల వారు తమలో విస్తారులైనట్లు సర్టిఫికెట్లను (డిప్లొమాలను) ఇచ్చి ప్రతి యేడూ కొంత మందిని దేశం మీదకు వదులుతున్నారు" అంటూగవర్నమెంటు వారిని. వారు నిర్దేశించిన సర్టిఫికెట్లను ఈసడింపుతో తూలనాడారు.

ఉదాహరణకు - యూనివర్సిటీలో ఇన్టెర్మీడియట్ గ్రాడ్యుయేట్ పొందినంతమాత్రాన ఆ వ్యక్తి తాను చదివిన విషయంలో పరిపూర్ణుడియాడు అనుకోడం మూర్ఖత మాత్రమే అవుతుంది ఆ వ్యక్తి పరిపూర్ణంగా తాను చదివిన విషయం తెలుసుకునేందుకు డిగ్రీ పొందిన తరువాత తాను స్వంతంగా ఎంతో కృషిచేయవలసి వుంటుంది.

అదేవిధంగా నృత్యశాస్త్రంలో డిప్లొమా పొందినంత మాత్రాన వారు నాట్య కళలో ఎదవర్ధస్థితికి వచ్చినట్లని ఎవరన్నారు: అది ఒక ప్రాథమిక ప్రమాణం మాత్రమే. డిప్లొమా సంపాదించిన తరువాత వారు ఎంతో స్వయంకృషి చేస్తేనేకాని మంచి అధ్యాపకులుగాకాదు

మిక్కిలి సువర్ణలత

నర్తకులుగాకాని కాలేదు వారు తమ వ్యక్తులో చేయలేయే కృషికి "డిప్లొమా సర్టిఫికెట్" ఒక మార్గాన్ని సూచిస్తుంది అంతేకావి. వారు పెద్ద నర్తకీమణులని. ప్రదర్శనలు బ్రహ్మాండంగా చేయగలరని కాదు. అది శ్రీ రాజీవి గ్రహించవలసిన ముఖ్య విషయం.

ప్రభుత్వ నృత్యకళాశాల విద్యార్థులకు విద్యితకాలం, సిలబస్ పుస్తకాలు మేము వారికి ఆ సమయంలో తీయారీ. మరియు వాక్యిల్ నేర్పాలి గవర్నమెంటు వారు పర్మిషయించిన సిలబస్ ప్రతిపత్రా కొంత భాగం విద్యితకాలంలో పూర్తిచేయాలి. ప్రయోగ విద్యార్థులకు ఈ ఇబ్బందులు వుండవు.

"దామోదరతిమ్మేంద్రకుమారుని"మీద రచించబడిన "శబ్ద" మును మార్చి "కృష్ణశబ్దం" అనడంలో బొచిత్యం వుందా"? అని శ్రీ రాజీవి ప్రశ్నించారు. "ఇది కృష్ణశబ్దం కాదన్నవారెంత మంది కూచిపూడి నాట్యాచార్యులకు తెలుసు" అని కూడా ప్రశ్నించారు. "కూచిపూడి"నాట్యాచార్యులు అపేక్షించుకొన్న ప్రతీ ఆచార్యులకీ ఈ విషయం తెలుసు. ఈ విషయంలో శ్రీ రాజీవి తమ అజ్ఞానాన్ని బైటపెట్టుకున్నారు. ఇది"కృష్ణశబ్దం"అనడంలో అనౌచిత్యం ఏమీలేదు. ఎందుచేతనంటె

"రారాసామిరారా, దామోదరతిమ్మేంద్ర కుమార" అన్న వాక్యాన్ని మార్చి.

"రారాసామిరారా యదువంశ సుధాంబుధీ" చంద్రా అని పూరించుటవల్ల మిగతా సాహిత్యం అంతా అటు శ్రీ కృష్ణునికి ఇటు దామోదరతిమ్మేంద్రునికి కూడా వర్తించేట్లుగా వున్నందువల్ల ఈ శబ్దం లోగడ "కృష్ణశబ్దం"గా మార్చారు. అంతకుక్రితం ఇది "దామోదరతిమ్మేంద్ర" శబ్దంగానే వాడుకలో వుండేది.

సుమారు 40 సంవత్సరముల క్రితం నుంచి ఆంధ్ర దేశంలోను, ఇతరరాష్ట్రాలలోను తమస్వయంగా ప్రదర్శనలు ఇచ్చి, అనేక మంది శిష్యులను తయారుచేసిన పలువిధాల నాట్యకళను ప్రచారంచేసిన పెద్దలు. పూజ్యులు శ్రీ వేదాంతం రాఘవయ్య, శ్రీ చింతా కృష్ణమూర్తి, శ్రీ వేదాంతం జగన్నాథశర్మ, శ్రీ వెంపటి పెదసత్యం, శ్రీ వేదాంతం ప్రహ్లాదశర్మ, శ్రీ అయ్యంకి తాండవకృష్ణ శ్రీ వెంపటి చినసత్యం, శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ, శ్రీ వనుమ రిపేణు గోపాలకృష్ణశర్మ ఇంకా పలువురు వున్నారు. ఇంతమంది పెద్దలు కలిసి చేసిన కృషిని మరచిపోయి నాట్యకళ ప్రచారంచేసిన కీర్తినంతటినీ ఏకవ్యక్తికో ఆపాదించడం మిగతా పెద్దలను కించపరచినట్లవుతుంది. ఇది శ్రీ రాజీవి గ్రహించాలి.

సుమారు 200 సంవత్సరముల క్రితం నుంచి ఈ "కూచిపూడి భామాకలాపం" మూడు రాత్రులు వరుసగా ప్రదర్శించే వారుట. మరి ఈనాడు కూడా అదే విధంగా మూడు రోజులు భామాకలాపాన్ని ప్రదర్శించే నాట్యాచార్యులు వున్నారు. అవకాశాన్ని కల్పించి నట్లయితే శ్రీ రాజీవిలాంటి వారి సందేహాన్ని నివృత్తిచేసే పెద్దలున్నారు. శ్రీ రాజీవి ఇవన్నీ గ్రహించవుండరనుకుంటాను.

ప్రపంచ ఖ్యాతిని గడించిన నర్తకీ మణులు, శ్రీమతి రుక్మిణీ అరుండేల్, శ్రీమతి బాలసరస్వతి. కూచిపూడి నాట్య గురుకులపతి శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి వద్ద కొంత శిక్షణ పొందిన సంగతి లోకవిదితమే. ఈ విషయం శ్రీ రాజీవిగారు గమనించ లేదనుకుంటాను.

ఏది ఏమయినప్పటికీ అందరినీ ఏకమొత్తంగా దుయ్యబట్టడం శ్రీ రాజీవికి సమంజసంగాలేదు

[ఈ చర్చ ఇంతటితో ఆపుదు
—ఎడిటర్]

సి.ఎస్.ఐ.ఆర్ సమస్యపై నిపుణుల పరిశీలనకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4

వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలి (సి ఎస్ ఐ ఆర్) నుండి అయా మంత్రిత్వ శాఖలకు, ఇతర సంస్థలకు 28 ప్రయోగశాలలకు బదిలీ చేసే అంశం పై నిపుణుల అభిప్రాయాన్ని తెలుసుకు నేందుకు ప్రభుత్వం తన నిర్ణయాన్ని వాయిదా వేయాలని అనేకమంది పార్లమెంటుసభ్యులు నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

నిపుణుల కమిటీలు లోగడ చేసిన సిఫారసులను ప్రభుత్వ నిర్ణయం భిన్నంగాఉన్నదని ఈ చర్య తీసుకోవడం దురదృష్టకరమని వారు తెలియజేశారు.

తమిళనాడుకు కావేరీ జలాల సరఫరాపై ఒప్పందం

బెంగుళూరు. సెప్టెంబర్ 4

కర్ణాటక నుండి తమిళనాడుకు కావేరీ జలాల సరఫరా కొనసాగింపునకు. తమిళనాడు నుండి కర్ణాటకకు విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం జి రామచంద్రన్ మధ్య ఒక శాశ్వతమైన ఒప్పందం కుదిరింది

శ్రీ రామచంద్రన్‌తో సమావేశం అనిపిన వెంటనే శ్రీ అర్స్ పత్రికలవారితో మాట్లాడుతూ పై విషయాన్ని వెల్లడించారు అయితే ఈ ఒప్పందం వివరాలను ఆయన వెల్లడించలేదు

నెహ్రూ యూనివర్సిటీ చాన్సలర్ పదవికి ఇందిరరాజీనామాకై విద్యార్థుల ఆందోళన

న్యూఢిల్లీ. సెప్టెంబర్ 4

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ చాన్సెలర్ పదవికి శ్రీమతి ఇందిరాగాంధీ వెంటనే రాజీనామా చేయాలని యూనివర్సిటీ విద్యార్థుల సంఘం నిన్న ఇక్కడి ఒక ప్రకటనలో కోరింది.

చాన్సెలర్‌పదవికి శ్రీమతి ఇందిరాగాంధీ వెంటనే రాజీనామా చేయని పక్షంలో యూనివర్సిటీ విద్యార్థులు సోమవారంనాడు ఆమె ఎంటి ఎదుట ప్రదర్శనలు చేయవలసినట్లు యూనివర్సిటీ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ సీతారాం ఏచూరి నిన్న ఇక్కడి పత్రికా ప్రతినిధులకు చెప్పారు

చాన్సెలర్ పదవినుండి శ్రీమతి ఇందిరాగాంధీని తొలగించడానికి తర్కలేమీ తీసుకోనకుండా జనతా ప్రభుత్వం నిర్లిప్తంగా ఉండడంపట్ల పరిపరిగానూ, ఆమె తొలగింపును కోరుతూనూ ఈ నెల 8న గురువారంనాడు యూనివర్సిటీలో ఒక రోజు సమ్మెజరపనున్నట్లు శ్రీ సీతారామ్‌చెప్పారు

అత్యవసర పరిస్థితి కాలంలో యూనివర్సిటీల అత్యాచారాలకు పాల్పడిన కారణంగా వైస్‌చాన్సెలర్ డాక్టర్ పి నాగభూషణ్, రిజిస్ట్రార్ శ్రీ ఎ జి చంద్రమణి విద్యా వ్యవహారాల సమన్వయాధికారి శ్రీ సి ఎన్. శర్మ, సెక్యూరిటీ ఆఫీసర్ పైన కూడా ప్రభుత్వం తర్క తీసుకోవాలని జనతా ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి చర్య తీసుకోనకపోవడంవల్ల విద్యార్థులు ఆందోళన చేపడుతున్నట్లు శ్రీ సీతారామ్ చెప్పారు.

అత్యాచారాలకు పాల్పడిన యూనివర్సిటీ అధికారులపై చర్య తీసుకోనడానికి జనతా ప్రభుత్వం యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ చంద్రమణి పదవీకాలాన్ని పొడిగించినవి, శ్రీ శర్మను విదేశ పర్యటనకై ఎంపిక చేసిందనీ శ్రీ సీతారామ్ ఆరోపించారు.

యూనివర్సిటీలోని వివిధ విభాగాల విద్యార్థులలో ఈ పైన పేర్కొన్న అంశాలపై వోటింగ్ జరపగా కేవలం ఒక్క విద్యార్థి మినహా మిగతా అందరూ చాన్సెలర్ పదవికీ కూడా ఇందిరా రాజీనామా చేయాలనే ప్రతిపాదనను సమర్థించారనీ, స్కూల్ ఆఫ్ లాంగ్వేజెస్ విద్యార్థుల సర్వసభ్య సమావేశానికి ఆ స్కూలు విద్యార్థికమైన వేనకాగాంధీ హాజరుకాలేదనీ ఆయన అన్నారు

వైస్‌చాన్సెలర్‌నూ రిజిస్ట్రార్‌నూ, అత్యాచారాలకు కారకులైన మిగతా సిబ్బంది అధికారులను ఎదవుకుండి తొలగించాలన్న ప్రతిపాదనను విద్యార్థులందరూ సమర్థించారని శ్రీ సీతారామ్ అన్నారు.

నైనిటాల్‌లో ఎన్నికల ప్రధానాధికారుల సమావేశం

న్యూఢిల్లీ. సెప్టెంబర్ 4

అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఎన్నికల ప్రధాన అధికారుల సమావేశం ఈ నెల 29,30 అక్టోబరు 1వ తేదీలలో నైనిటాల్‌లో జరుగుతుంది. ఓటర్ల జాబితాల సవరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బాలెట్ పత్రాల చెక్కింపు, ఎన్నికల నిర్వహణ, ఎన్నికల ఖర్చుల సవరణలు మొదలైన విషయాలు ఈ సమావేశంలో చర్చిస్తారు.

కర్ణాటక ఎయిడెడ్ కాలేజీల టీచర్లకు చెక్కులద్వారా రాజీతాలు

బెంగుళూరు. సెప్టెంబర్ 4

వచ్చేనెల ఒకటవ తేదీనుండి ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకులకు వేతనాలు వారికి నేరుగా చెక్కులద్వారా చెల్లించాలని కర్ణాటక మంత్రివర్గం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ఇక్కడి విలేకరులతో చెప్పారు.

పడవ మునిగి 50మంది మృతి

ఇండోర్. సెప్టెంబర్ 4

నర్మదానదిలో నేటి మధ్యాహ్నం ఒక పడవ ప్రమాదానికి గురయినవుడుఅందులో ప్రయాణిస్తున్న 50మంది వ్యక్తులు మరణించారు. ఈ ఎడవలో 95 మంది ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

భారీవర్షాలవల్ల మహారాష్ట్రలో నలుగురి మృతి

బొంబాయి. సెప్టెంబర్ 4

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలమూలంగా మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలలో నలుగురు వ్యక్తులు మృతిచెందారు.

గుజరాత్‌లోని వివిధ ప్రాంతాలలో కూడా కుండపోతగా వర్షాలు కురుస్తున్నట్టు అహమదాబాద్‌కు చేరిన సమాచారంవల్ల తెలిసింది.

మంగుళూరులో మామూలు పరిస్థితి

మంగుళూరు. సెప్టెంబర్ 4

మంగుళూరులో నిన్నమామూలు పరిస్థితి నెలకొన్నది అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు వార్తలంలేవు.

నిన్న హింసాత్మక సంఘటనలు జరిగిన ప్రాంతాలను. కర్ణాటక పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అల్బర్ట్‌మనోరాజ్, తదితర ఉన్నతాధికారులు సందర్శించారు.

బ్రిటన్ హైకమిషనర్‌గా గోరే నియామక ప్రకటన

న్యూఢిల్లీ. సెప్టెంబర్ 4

శ్రీ ఎస్. జి. గోరే బ్రిటన్‌లో భారత హైకమిషనర్‌గా నియమితులయినట్టు నిన్న అధికారికంగా ప్రకటించారు.

శ్రీ గోరే పూర్తి పేరు నారాయణ్ గణేశ్ గోరే, 1980 నుండి ఆయన రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. 1951 నుండి 62 వరకు పార్లమెంటు సభ్యుడిగాను 1970 నుండి 76 వరకు ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడిగాను ఉన్నారు. ప్రస్తుతం ఆయన 'జనతా' అనే ఆంగ్ల వారపత్రిక సంపాదకుడిగా ఉన్నారు.

అన్నిపారీల నిధులపైనా దర్యాప్తు జరిపించాలని చవాన్ సూచన

అహమ్మదాబాద్. సెప్టెంబర్ 4

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడానికే కాంగ్రెస్ పార్టీ నిధులను గురించి ప్రభుత్వం దర్యాప్తు జరిపిస్తున్నదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ వై బి చవాన్ నిన్నఇక్కడఅన్నారు

"కాంగ్రెస్ నిధుల విషయంలో మాత్రమే సత్యాన్ని జరిపించడం ఎందుకూ మిగతా పార్టీల నిధుల గురించి ఎందుకని దర్యాప్తు జరిపించడం లేదు"అని శ్రీ చవాన్ ప్రశ్నించారు

మహారాష్ట్రలో పర్యటన సందర్భంగా శ్రీ వై బి చవాన్ నిన్న ఇక్కడకాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాలు చెప్పారు.

"ఎన్నికలలో ఓటమి పొందిన మనమేమీ నిరాశజీవులం కావడంలేదు జనతా పాలనలో సామాన్యమానవుడు గొరవంగా బ్రతికే అవకాశం లేక పోతున్నందుకు ఆందోళన చెందార్సి వస్తున్నదని. అన్నారాయన

జనతాపార్టీకి ఎన్నికలలో విజయం లభించడంతో దేశం పెనక్కు మళ్ళుతున్నది. సామాన్యమానవుడు మితిమీరిన కష్టనష్టాలకు గురికావలసి వస్తుంది అన్నారాయన.

జనతాపార్టీ విధానాలలోని లోపాలను బయటపెట్టి దేశవ్యాప్తంగా ప్రజలకు అలోపాలను గురించి తెలియజేయవలసిన నైతిక బాధ్యత ప్రతిపక్షపాయకుడుగా తనకు ఉన్నదని శ్రీ వై బి చవాన్ అన్నారు.

30 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ఏమీ సాధించలేకపోయి దన్న జనతా నాయకుల విమర్శను శ్రీ చవాన్ ఖండిస్తూ వ్యవసాయం ఎరిగ్రామాలు, [illegible] ప్రజా స్వామ్యబద్ధంగా లోక్ కాంగ్రెస్ సహిత పార్టీలన్నీ కాంగ్రెస్ పరిపాలనవల్లనే సామాన్యమానవుడు నేడు ధైర్యంగా నిలబడి గలుగుతున్నాడని ఆయన అన్నారు.

విమదలాల కమిషన్ ఆఫీసు నగరంలో ఏర్పాటుకు సూచన

కొత్తగూడెం. సెప్టెంబర్ 4

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పైన కొందరు రాష్ట్ర మంత్రులపైన వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తుకోసం నియమించిన విమదలాల కమిషన్ కార్యాలయాన్ని బొంబాయిలో ఏర్పాటు చేయడం పట్ల శాసనసభలోని జనతాపార్టీ సభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య నేడు ఆసంతృప్తి ప్రకటించారు.

కమిషన్ ముందు సాక్ష్యం ఇవ్వదలచిన రాష్ట్ర ప్రజలు బొంబాయి వెళ్లి సాక్ష్యం ఇవ్వడం సాధ్యపడదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిషన్ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

మద్య నిషేధానికి కాశ్మీర్ వ్యతిరేకత

న్యూఢిల్లీ. సెప్టెంబర్ 4

దేశంలో కొన్ని ప్రాంతాలలో మద్య నిషేధం విధించినప్పటికీ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో మాత్రం మద్య నిషేధంవిధించే అవకాశంలేదని జమ్మూ కాశ్మీర్ ఉపముఖ్యమంత్రి శ్రీ మీర్జాఅఫ్జల్ బేగ్ నిన్న తెలియజేసారు. టూరిజమ్‌ద్వారా రాష్ట్రానికి సాలీనా 56 కోట్ల ఆదాయం వస్తున్నదనీ రాష్ట్ర ఆదాయం దీనిపైనే ఎక్కువగా ఆధారపడిందనీ ఆయన చెప్పారు.

రైల్వే సిబ్బందికి కనీస బోనస్‌కై విజ్ఞప్తి

అహమదాబాద్. సెప్టెంబర్ 4

రైల్వే సిబ్బందికికూడా ఇతర పరిశ్రమలలో మాదిరిగా 8.33 శాతం కనీస బోనస్ చెల్లించాలని అఖిలభారత రైల్వే కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ప్రయాగుప్త నిన్న కోరారు.

శ్రీలంకనుండి రష్యన్ కార్మిక నాయకుల బహిష్కారం

కొలంబో, సెప్టెంబర్ 4

సిలోన్ కార్మిక కాంగ్రెస్ ఆహ్వానంపై ఇటీవల ఇక్కడికి విచ్చేసిన ఇద్దరు రష్యన్ కార్మిక నాయకుల పీఠాల కాలపరిమితిని శ్రీలంక ప్రభుత్వం తగ్గించి వారిని వెంటనే దేశాన్ని వదిలి పోవలసిందిగా ఆదేశించింది శ్రీలంకలో ఇటీవల చెలరేగిన మత కలహాల వెనుక రష్యా హస్తం వున్నట్లు ఇక్కడి పత్రికలు వార్తలు ప్రచురించాయి

యుగోస్లావియా అలీనోద్యమానికి చైనా మద్దతు

పెకింగ్. సెప్టెంబర్ 4

పెకింగ్‌లో చైనా నాయకులతో చర్చలు జరిపిన అనంతరం యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్‌టిటో విన్న హాంగ్‌కాంగ్ పట్టణం చేరారు.

నేటి చర్చలలో చైనా నాయకులు యుగోస్లావియా అలీన విదానాలకు, అలీనోద్యమానికి మద్దతును వ్యక్తం చేశారు.

టోకు ధరల సూచి స్వల్పంగా పెరుగుదల

న్యూఢిల్లీ. సెప్టెంబర్ 4

అన్ని పరుకులకూ సంబంధించిన అధికారిక టోకు ధరల సూచి గతనెల 20వ తేదీతో అంతమైన వారంలో 1970-71లో 100 పాయింట్లు ప్రాతిపదికగా తీసుకుంటే 188.4 పాయింట్లు ఉన్నది ఇది అంతకు ముందువారంలో 188 పాయింట్లు మాత్రమే ఉన్నది. సమీక్ష వారంలో ఈ మూడిలో అంతకుముందు వారంకంటే పాయింట్ 2 శాతం పెరుగుదల కనిపించింది.

రష్యాలో చర్చలపై ప్రధాని మొరార్జీకి లిమాయే వివరణ

న్యూఢిల్లీ. సెప్టెంబర్ 4

భారత-సోవియట్ సాంకేతిక సంయోజకుడైన మాస్కోలోని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ మధులిమాయే నిన్నఇక్కడ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయిని కలుసుకొని రష్యన్ నాయకులతో జరిపిన చర్చలను గురించి తెలియజేశారు.

ఇద్దరు పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

న్యూఢిల్లీ. సెప్టెంబరు 4

అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు సత్యమ్ బెంగాల్‌కు చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు రాష్ట్రపతి పోలీసు పతకాలు బహూకరించారు. వీరు ధార్జిలింగ్‌కు చెందిన పోలీస్

భూసంస్కరణల సత్వర అమలుకు బర్నాలా సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

భూముల గరిష్ఠ పరిమితికి సంబంధించిన అన్ని కేసుల పరిష్కారం ఈ సంవత్సరాంతంలోగా పూర్తి చేయించగలిగేట్లు నెలవారీ లక్ష్యాలను నిర్ణయించి వాటిని పూర్తి చేసే ఏర్పాట్లు చేయాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సురజిత్‌సింగ్‌బర్నాలా నేడు రాష్ట్రాలను కోరారు.

జమ్మూ-కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లకు శ్రీ బర్నాలా టెలిఫోన్ సంభాషణ ద్వారా ఈ సూచన చేశారు.

గత జూన్‌నాటికి దేశంలోని వివిధ రాష్ట్రాలలో మొత్తం 2 లక్షల 16 వేల కేసులు మిగిలి ఉన్నట్టు వాటి సత్వర పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని శ్రీ బర్నాలా కోరారు.

భూసంస్కరణలను సత్వరంగా అమలు జరిపి తగు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని ఆయన అన్నారు.

భూకమతాలపై పరిమితి ద్వారా వ్యవసాయ రంగంలో వ్యత్యాసాలు సాధ్యమైనంతగా తొలగించి, భూమిని గరిష్ఠపరిమితి ద్వారా మిగిలిన భూములను భూములేని పేదలకు ముఖ్యంగా హరిజన, గిరిజనులకు పంచి పెట్టడమే ఈ భూసంస్కరణల ప్రధాన లక్ష్యమని, అందువల్ల దీనికి ప్రభుత్వం అధిక ప్రాముఖ్యం ఇస్తుందని ఆయన అన్నారు.

భూముల గరిష్ఠ పరిమితి కేసుల పరిష్కారంలో జాప్యం వల్లనూ, పరిమితిని ప్రకటించిన భూములు పైకం ఇవ్వటికి భూస్వాముల అదినంలోనే ఉండడంవల్లనూ ఈ భూసంస్కరణల ఆశయాన్ని బలిం కడగలో జాప్యం ఏర్పడుతున్నదని ఆయన అన్నారు.

కొత్తగా భూములను కేటాయించిన పేదలను ఆ భూముల నుండి వెళ్ళగొట్ట

జాంబియాలో కర్ఫ్యూ బ్లాక్ అవుట్

ఉసాకా, సెప్టెంబరు 4

ఈ వారం మొదట్లో తమ దేశంపై రొడీషియా విమానాలు దాడి చేయడంతో జాంబియానీనూ, పరి మూడవపట్టణాలలోనూ రాత్రి కర్ఫ్యూ బ్లాక్ అవుట్ విధించినట్లు జాంబియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

వచ్చేమంగళవారం వరకు రోజూ రాత్రి 8 గంటల నుండి మర్నాడు ఉదయం ఐదు గంటలవరకు కర్ఫ్యూ, బ్లాక్ అవుట్ అమలులో ఉంటాయి. ఆ తర్వాత, వీటిని కొనసాగించే విషయాన్ని అప్పుడు పరిశీలిస్తామని జాంబియా-రొడీషియా సరిహద్దులోని పేరాశ్లపై గత బుధవారం రొడీషియా విమానాలు దాడి చేసినట్లు, జాంబియా ప్రభుత్వం ఆరోపించింది.

దక్షిణమధ్య రైల్వే పరిధి విస్తరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 4

దక్షిణ మధ్య రైల్వేలో గుంతకల్లు డివిజన్‌ను, సెంట్రల్ రైల్వేలో షోలాపూర్ డివిజన్‌ను తమలోనికి కేంద్ర రైల్వేమంత్రిత్వశాఖ నిర్ణయించిన దరిమిలా ఆ యా రైల్వే మండలాలలో పాలన ఏర్పాటుకై పరిపాలించిన తగు సర్దుబాట్లు చేస్తున్నారు.

గుంతకల్లు డివిజన్ రాయలసీమప్రాంతానికి యాత్రాకేంద్రమైన తిరుపతికి సేవలందిస్తుంది. షోలాపూర్ డివిజన్‌లో భాగమైన వాడి, సికింద్రాబాద్, రాయచూర్ మధ్యగల భాగాన్ని గుంతకల్ డివిజన్‌లో భాగంగా దక్షిణ మధ్య రైల్వేలో ఉంచుతారు. రేపటి నుండి ఆ కొత్త భాగం వరకు గల పశ్చిమను దక్షిణ రైల్వేలో ఉంచుతారు. గూడూరు, రేణిగుంట స్టేషన్‌లో వాటి యార్డులు దక్షిణ మధ్య రైల్వే కంట్రోల్ కిందికి వస్తాయి. ఈ సర్దుబాట్లతో దక్షిణ మధ్య రైల్వే పరిధి 400 కిలోమీటర్ల వరకు పెరుగుతుంది.

నగరంలో నేడు

ఉదయం 11-15 గంటలకు నికిందరాబాద్‌లోని మహాంకాళి దేవాలయంలో రాష్ట్ర యాదవమహాసభ జరుగుతుంది. యాదవ మహాసభ ఆధ్వర్యంలో రాత్రి ఏడు గంటలనుండి కృష్ణజయంతి జరుగుతుంది.

* * *

సాయంత్రం ఆరుగంటలకు సైదాబాద్ కాలనీలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో "శ్రీకృష్ణ జన్మాష్టమి" ఉత్సవం జరుగుతుంది.

* * *

సాయంత్రం ఆరుగంటల నుండి పాతబోయినపల్లి శ్రీ ఆంజనేయ మందిరంలో శ్రీ కాట రామలింగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జయంతి జరుగుతుంది. శ్రీ పెద్దవులి నరసింహయాదవ్ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు.

* * *

రాత్రి 12 గంటలకు రామగోపాలరావు పేటలోని శ్రీ డి.ఆగమయ్య యాదవ్ గృహంలో కృష్ణజయంతి జరుగుతుంది.

* * *

ఉదయం ఏడు గంటల నుండి చందర్‌గూడాలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో కృష్ణ జయంతి జరుగుతుంది. సాయంత్రం ఆరుగంటలకు శ్రీ సత్యనారాయణ వ్రతం జరుగుతుంది.

దానికై భూస్వాములు ఆమోదయోగ్యాలను పాల్పడుతున్నట్లు వెలువడుతున్న వార్తల నట్లు ముఖ్యమంత్రులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని శ్రీ బర్నాలా కోరారు.

భూములు లభించిన పేదలపై భూస్వాములనుండి ఎట్టి దౌర్జన్యాలు జరగకుండా సత్వరంగా రక్షణకల్పించాలని శ్రీ బర్నాలా ముఖ్యమంత్రులకు సూచించారు.

భూముల పరిమితి ద్వారా లభించిన మిగులు భూములను సత్వరంగా స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టడానికి ప్రభుత్వ అదినంలోని భూములన్నింటినీ కూడా పేదలకు వచ్చే సంక్రాంతిలోగా పంచిపెట్టడానికి తగు కార్యక్రమాలను రూపొందించాలని శ్రీ బర్నాలా ముఖ్యమంత్రులను కోరారు.

మిగులు భూములుగా ప్రకటించిన 15 లక్షల 50 వేల హెక్టార్లలో ఇప్పటి వరకు 8 లక్షల 20 వేల హెక్టార్లను మాత్రం వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు స్వాధీనం చేసుకున్నాయన్న విషయం దాలా అసంతృప్తిని కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

భూములు లభించిన పేదలు అసలైన వృత్తులు చేపట్టడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు తగు ఆర్థిక సహాయాన్ని అందజేసే ఏర్పాటు చేయాలని శ్రీ బర్నాలా సూచించారు.

ఎడారుల వ్యాప్తి నిరోధానికి పథకం

నైరోబీ, సెప్టెంబర్ 4

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోని భూములు ఉత్పాదకత్రాలుగా మారి పోయి ఉండడాన్ని క్రమంగా అలా మారుతు ఉండడాన్ని అరికట్టడానికై సంయుక్త సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని భారతప్రభుత్వం ప్రతిపాదించింది.

ఐక్యరాజ్యసమితి పరిసరాభివృద్ధి కార్యక్రమం, యునెస్కో, ప్రపంచ వాతావరణ పరిశోధనా సంస్థ, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధినిధి ఇత్యాది సంస్థలు ఈ సహకార సంఘంలో సభ్యులుగా ఉంటాయి.

ఎడారుల పెరుగుదల నిరోధానికై ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న మహాసభ స్వాధ్యాయ సమావేశంలో భారత ప్రతినిధి డాక్టర్ ఎమ్. ఎస్. స్వామినాథన్ ఈ ప్రతిపాదన చేశారు.

ఈ కార్యక్రమాల నిర్వహణకు తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికై మహాసభ ఆమోదించిన త్రిసూత్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ స్వామినాథన్ ఈ ప్రతిపాదన చేశారు.

జనతాహయాంలో హరిజనులపై అత్యాచారాలు పెరిగాయనివిమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 4

హరిజనులు, గిరిజనులు ఇతర బలహీన వర్గాల ప్రజల భద్రతకై పోరాటం సాగించడానికి రామ పథకాలు, ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకంకావాలని సి.పి.ఐ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు పిలుపు నిచ్చారు.

హరిజనులు, గిరిజనుల ఉద్యోగోద్యమ రంగ పథకాలు ప్రసంగిస్తూ శ్రీ భూపేష్ గుప్తా పైమాటన చేశారు.

కేంద్రంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరిజనులు, గిరిజనుల బలహీన వర్గాల ప్రజలపై అత్యాచారాల సంఘటనలు పెరిగాయని, జనతాప్రభుత్వం అధికారంలోకి రాగానే భూస్వాములు ధైర్యం పుంజుకొన్నారని ఆయన విమర్శించారు.

హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజల భద్రతకై పోరాటం సాగించడానికి రామ పథకాలు, ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకంకావాలని సి.పి.ఐ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు పిలుపు నిచ్చారు.

సి.పి.ఐ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయులకు రైలు ప్రయాణం రాయితీ సౌకర్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

రైలు ప్రయాణాల్లో ఇచ్చే రాయితీ సౌకర్యాన్ని ఇప్పుడు రైల్వేశాఖ ఉపాధ్యాయులందరికీ పొడిగించింది. ఉపాధ్యాయులు విద్యాసంబంధమైన పర్యటనలకు సంబంధించిన పర్యటనపై వెళుతూ ఆ మేరకు జిల్లా విద్యాధికారి నుంచి ఒక సర్టిఫికెట్ పొందు పరచిన సందర్భాల్లో మాత్రమే ఈ సదుపాయం కలిగిస్తారు. ఇంతకుముందు నలుగురు కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒక బృందంగా విద్యా పర్యటనలు జరిపే బృందానికి మాత్రమే ఈ రాయితీ మంజూరు చేసేవారు.

పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు కూడా ఐదుగురికంటే ఎక్కువ ఉన్న బృందాలకు ఇవ్వడం రైల్వేశాఖ ఈ రాయితీ ప్రయాణం రాయితీ ఇస్తుంది. అయితే ఇందుకు పలానా పోస్టు గ్రాడ్యుయేట్ తరగతికి చెందిన విద్యార్థుల సంఖ్య ఎంత మించకూడదన్న ఆంక్షలు ఉన్నట్లు ఆ సంస్థ అధికారి ఒక నోట్‌లో ఇవ్వవలసి ఉంటుంది.

కేంద్ర సమాచార మంత్రి శ్రీ అద్వానీ శనివారంనాడు గుల్బర్గా దూరదర్శన్ రిలే కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఒక జానపద నృత్యాన్ని తిలకిస్తున్నప్పటి దృశ్యం

6నుండి టెక్నాలజీ కాలేజి విద్యార్థుల నిరాహార దీక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 4

ఈనెల 6వ తేదీ నుండి తమకోర్కెల సాధనకు నిరవధిక నిరాహారదీక్ష చేయనున్నట్లు, ఉస్మానియా విశ్వవిద్యాలయం టెక్నాలజీ కళాశాల విద్యార్థులు నిర్ణయించారు. వివరాలు సంవత్సరం మొదట సెమిస్టర్‌కు సమయం ప్రమోట్ చేయాలనీ, నాలుగవ సంవత్సరంలోని రెండవ సెమిస్టర్ సబ్జెక్టులలో కొన్నింటిని వచ్చే సంవత్సరం మొదటి సెమిస్టర్ సబ్జెక్టులుగా మారి కొన్నింటిని రెండవ సెమిస్టర్ సబ్జెక్టులుగా పరిగణించాలనీ వారు కోరుతున్నారు.

మల్కారం మాజీపై నిరసనకు భూమి పట్టాలకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4

మేడ్చల్ తాలూకాలోని మల్కారం గ్రామంలో మాజీ పై నిరసనకు కేటాయించిన భూములకు పట్టాలు మంజూరు చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర మాజీ పై నికుల సంఘం సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 25 సంవత్సరాల క్రితం 400 మంది మాజీ పైనికులకు ఆ గ్రామంలో భూములు కేటాయించారని, వారు సాగు చేయడమేగాక ప్రభుత్వానికి పన్నులు కూడా చెల్లించారని ఆ విజ్ఞప్తిలో పేర్కొంటూ ఇప్పటికీ వారికి ఆ భూములపై హక్కులు లేవని తెలిపారు. ఆ భూములపై 25 ఏండ్లనుండి ఎంతో కష్టపడ్డామని ఆయన అన్నారు.

జనతాహయాంలో హరిజనులపై అత్యాచారాలు పెరిగాయనివిమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 4

హరిజనులు, గిరిజనులు ఇతర బలహీన వర్గాల ప్రజల భద్రతకై పోరాటం సాగించడానికి రామ పథకాలు, ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకంకావాలని సి.పి.ఐ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడు పిలుపు నిచ్చారు.

హరిజనులు, గిరిజనుల ఉద్యోగోద్యమ రంగ పథకాలు ప్రసంగిస్తూ శ్రీ భూపేష్ గుప్తా పైమాటన చేశారు.

కేంద్రంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరిజనులు, గిరిజనుల బలహీన వర్గాల ప్రజలపై అత్యాచారాల సంఘటనలు పెరిగాయని, జనతాప్రభుత్వం అధికారంలోకి రాగానే భూస్వాములు ధైర్యం పుంజుకొన్నారని ఆయన విమర్శించారు.

రావు గోపాలరావుకు త్వరలో సన్మానం

హైదరాబాద్, సెప్టెంబర్ 4

ప్రఖ్యాత సినీనటుడు శ్రీ రావు గోపాలరావుకు రవీంద్ర భారతిలో వచ్చే సోమవారం నాడు సన్మానం జరుగుతుంది. ఆంధ్ర పాపారాయ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో శ్రీ రావుగోపాలరావుకు "నటప్రవీణ" అనే బిరుదాన్ని ప్రదానం చేస్తారు.

కుషాయిగూడలో శ్రీరామ యువజన సంఘం కార్యవర్గం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 4

మేడిపల్ తాలూకా కుషాయిగూడలో శ్రీరామ యువజన సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల గ్రామసర్పంచ్ శ్రీ యస్. ఎనపారెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీరామ యువజన సంఘం ఎల్లాగ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు, సాంస్కృతికోత్సవాలను ఆరుషుతూ నిర్వహిస్తుంది. ఎన్నిక సంవత్సరానికి సంఘం సభాపతిగా శ్రీ బల్లా కృష్ణమోహన్, అధ్యక్షులుగా శ్రీ పగడాల బ్రహ్మయ్య ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ పిట్టిరెడ్డి చంద్రారెడ్డి, కార్యదర్శిగా శ్రీ యస్. జగన్నాథరెడ్డి సహాయకార్యదర్శిగా శ్రీదూసరి అంజయ్య కోశాధికారిగా శ్రీ యస్. అంజిరెడ్డి ఎన్నికయ్యారు.

హైదరాబాద్‌టి.వి. కేంద్రంనుండి అక్టోబర్‌లో ప్రసారాలు ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 4

హైదరాబాదు టెలివిజన్ కేంద్రం అక్టోబర్ మూడవ వారంలో పనిచేయడం ప్రారంభిస్తుందని కేంద్ర సమాచార సహకారశాఖ మంత్రి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ అన్నారు.

శ్రీ అద్వానీ నిన్న ఇక్కడ విమానాశ్రయంలో ఎత్రకలవారితో మాట్లాడుతూ హైదరాబాదు టి. వి. కేంద్రానికి అక్టోబర్ 8న రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేయవలసి ఉన్నదని, అయితే ఆయన వైద్య చికిత్సకోసం న్యూయార్క్ వెళుతున్నందున ఈ విషయాన్ని పునఃపరిశీలించవలసిన అవసరం ఏర్పడినదని అన్నారు.

గుల్బర్గా టెలివిజన్ కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన అనంతరం శ్రీ అద్వానీ ఇక్కడకు వచ్చారు. ఆ తరువాత ఢిల్లీ వెళ్ళారు. ఢిల్లీ వెళ్ళే ముందు ఆయన గవర్నర్ శ్రీ పి తి లాయాముఖ్తిని కలుసుకున్నారు.

గుల్బర్గా టెలివిజన్ కేంద్రం ప్రారంభం

గుల్బర్గా, సెప్టెంబర్ 4

ప్రజల విద్యాభివృద్ధికి మానసిక వికాసానికి తోడ్పడే సాధనంగా టెలివిజన్‌ను రూపొందించాలన్న దే ప్రభుత్వ విధానమని కేంద్ర సమాచార మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ నిన్న ఇక్కడ అన్నారు.

టెలివిజన్ కార్యక్రమాల వ్యాప్తికై ఎంత డబ్బు ఖర్చుచేసినా సత్ఫలం లేదనీ గ్రామాలలో సి రైతులకు వృత్తివారికి కూడా ఈ కార్యక్రమాలు ఏకీభవించేలా పాలు విద్యను కూడా పనుకూడుస్తాయనీ ఆయన అన్నారు.

గుల్బర్గా వద్ద టెలివిజన్ కేంద్రాన్ని శ్రీ అద్వానీ నేడు ప్రారంభోత్సవం చేస్తూ ఈ విషయం చెప్పారు.

ఇట్టి కేంద్రాలే త్వరలో హైదరాబాద్, ముజఫర్‌పూర్, పంజాబ్‌పూర్‌లలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జె.పి.తో బ్రిజ్‌లాల్ వర్మ సమావేశం

పాట్నా, సెప్టెంబర్ 4

కమ్యూనిస్టు మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ నిన్న ఉదయం శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో 45నిముషాలపాటు సమావేశమయ్యారు.

కాశీమాతపై బ్రిటిష్ పోస్టర్‌పట్ల ఆక్షేపణ

లండన్, సెప్టెంబరు 4

కాశీమాతను న్యూనపరిచే విధంగా ప్రచురిస్తూ బ్రిటిష్ భక్తిమండలి విడుదలచేసిన ఒక పోస్టర్‌ను తొలగించాలని బ్రిటన్‌లోని హిందూమత నాయకులు ఉద్ఘాటించారు. పారిశ్రామిక ఇంజనీరు అంటూ అని ఉన్న ఆ పోస్టర్లు సంబంధిత ఆధ్యాత్మిక పరిషత్తు బ్రిటిష్ ప్రభుత్వంలో భారత హైకమిషన్ భారత ప్రభుత్వంలు పూర్ సంప్రదింపులు జరపాలని వారు అభ్యర్థించారు.

ఎత్రకలలో వస్త్రసమస్యలు, వస్త్రపు లను వ్యర్థ చేయడాన్ని నివారించడానికి ఉద్యమం ప్రారంభించాలని ఎత్రికులకు ఉద్బోధించడానికి ఆ పోస్టర్‌ను విడుదలచేసారు. ఆ పోస్టర్లో మనుషుల పుర్రెల గోడలను దరించి ఐదుపొంతి నోట్లను నమిలి మ్రింగుతున్న కాశీమాత బొమ్మ ఉంది. "కాశీవల్ల ఏకెంత రసం వ్యర్థ అవుతున్నది," అన్నోస్టర్ పైన ప్రాసి ఉంది.

భారతీయ విద్యా భవన్‌వంటి భారతీయ సాంస్కృతిక సంస్థ సంస్థలుకూడా ఆ పోస్టర్‌లోని అంశాలను గర్హించాయి. అయితే అనియాదేశాలలో హిందూనాయకులు ఆర్యం తరాలను భద్రతామండలి అధ్యక్షుడు జేమ్స్ లోగ్సిన్‌ప్రభుత్వం. భారతదేశంలో జాతి చాలామక్కు ఉన్నవనీ తనకు తెలిసినంత వరకు విధ్వంస కాండకు వ్యతిరేక కాని ప్రతికలనీ ఆయన అన్నారు.

సహకార బ్యాంకుల సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 4

రాష్ట్రంలోని 26 సహకార కేంద్ర బ్యాంకుల యూనియన్ సిబ్బంది ప్రతినిధుల సిబ్బంది ప్రతినిధుల సంయుక్త సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేసి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై కృషిచేయడానికి కార్యిక మంత్రి శ్రీ అంజయ్య నిర్ణయించారు.

రాష్ట్రంలో సహకార కేంద్రబ్యాంకుల సిబ్బంది గత నెల 18 నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు.

సిబ్బంది పికెటింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4

26 సహకార కేంద్ర బ్యాంకులకు చెందిన మొత్తం 9,400 మంది ఉద్యోగులు ఈనెల ఎనిమిదో తేదీన సామూహిక నిరాహార దీక్ష జరుపుతారు. రాష్ట్రబ్యాంకు సిబ్బంది సమస్యల కార్యనిర్వాహకవర్గం మొన్న ఒక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నది. సహకార కేంద్ర బ్యాంకు సిబ్బంది సమ్మె 16వ రోజులో ప్రవేశించిన దృష్ట్యా సమ్మె పరిస్థితిని సమీక్షించే నిమిత్తం ఈ సమావేశం జరిగింది.

వివాదం పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తగినచర్యలను తైకొనలేదని సమాఖ్యప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. సహకారబ్యాంకుల కోర్కెలు పరిష్కరించక పోయినట్లయితే వాణిజ్య బ్యాంకులు కూడా సమ్మెకు దిగుతాయని ఆయన అన్నారు.

సమ్మెచేస్తున్న వారిలో సహకార శాఖ ఉద్యోగులు సహకరించడం లేదు. తమకు కొమ్మిదవ లేకపోతే పికెటింగ్ కూడా ఇస్తామని ఆయన తెలియ చేశారు.

ఉత్తరాంధ్ర జిల్లాలో సమ్మెచేస్తున్న సహకార బ్యాంకు సిబ్బందికి వత్తిడిగా స్థానిక వాణిజ్య బ్యాంకుల ప్రతినిధులుకూడా సిరహారదీక్షలో పాల్గొంటున్నట్లు సమాచారం అందినది.

స్మగ్లింగ్ నిరోధానికి గట్టి చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

స్మగ్లింగ్ కార్యకలాపాలు నిరోధించడానికై కస్టమ్స్‌శాఖ సహకారం అందకపోవడం ఆందోళనకరంగా ఎనిచేయాలని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ పతేల్ ఆదేశాలు సూచించారు.

మంగళవారం 6-9-77

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

ఉదయం 7.15కి అర్.సి.యు. పుణ్యకీలు, 8.30కి తిరిగి మధ్యాహ్నం 12.05కి కె రాజలక్ష్మి గానం, మధ్యాహ్నం 2.10కి ఉన్నతపాఠశాల విద్యార్థులకు అంగ్లపాఠం, రాత్రి 8.25కి పెద్దలకు విద్యా పఠనం, ప్రసంగం, 8.00కి మృత్యువు అత్మ హత్య ఆర్థర్ నాటకం, 8.45కి సుస్వర్ణి, కవితా గానం.

హైదరాబాదు-బి

ఉదయం 6.40కి ఈశ్వర అల్లా నేకనామమురేసి, బాయిగోపాలి. సింగరాజి మూర్తిహాన్, జె పూరి, 9.05కి తిరిగి రాత్రి 9.00కి ఎమ్. కిమ్మెర్ గానం, రాత్రి 8.35కి ఎం.టి. మాధుర్, కృష్ణాగంగూరి సరళాపూర్, ప్రేమనాథ్ సుగమ సంగీత.

యువవాణి

ఉదయం 7.10కి ఎస్ సి ఉషారాణి గానం; 7.25కి కృతిమమాత్ర పిలాదు శ్రీ కె ఎల్. దారి అంధ్ర ప్రసంగం; ఎస్ కె.సి పై మేజర్ ఎ నరర్ బి. హెచ్ బాలాచార్జీ అంధ్ర ప్రసంగ ం;7.45కి సినిమా పాహిత్యం సాహిత్యమేనా-వర్సా రాయంత్రం 6.15 హిందూస్థానీ సంగీతం డి విద్యారావు. సితార్ 6.20 పాత్రత సంగీతం

విజయవాడ

ఉదయం 7.15 డి. రామమోహనరావు విదుషోత్తమ సుమతి-మృదంగం (యుగళం) 8.30కి తిరిగి మధ్యాహ్నం12-05కి ఎస్.సి శ్రీనివాస అయ్యంగార్ వయొలిన్; 1.40కి సవరి విద్యాల ప్రభావతి సిరియల్ నాటకం రాత్రి 7.15కి సంకరాభరణ ఎత్తుల పోషణ సంధానం; 8.10కి మృత్యువు అత్మహత్య నాటకం;

విశాఖపట్టణం

మధ్యాహ్నం 1.10 మధురై మణి అయ్యర్ : గానం రాత్రి 7.15 జీడి మామిడి తోట్లోఎవిపాట్లు-కె రామారావుతో పరిచయం; 8.00 నాటకం;

తిరుపతి

6.10కి ముకుంద పాలస్తోత్రం, మాధవ పరిణం; 8.20కి అనిలేని వెంకయ్య బృందం: నాద స్వరం

మధ్యాహ్నం 12.40కి త్యాగయ్య, పండ్యాల శ్రీనివాసులు సిరియల్ నాటకం. మూడవ భాగం రాత్రి 8.00 కి నాటకం. 1.45కి హైదరాబాద్‌వలె.

భట సంగ్రహం విడుదల ఉత్సవంపై రేడియో నివేదిక

హైదరాబాద్, సెప్టెంబర్ 4

గత 40 వ తేదీన మంత్రాలయంలో జరిగిన ఆరాధన ఉత్సవంలో శ్రీ రామేంద్ర స్వామిజీ భట సంగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ జె వెంకట్రావు విడుదల చేశారు. దేశం నలుమూలల నుంచి ప్రముఖ పండితులు అనేక మంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవంపై తెలుగులో ఆకాశవాణి హైదరాబాద్ "ఎ" కేంద్రంనుంచి ఈ నెల 6వ తేదీ మంగళవారం రాత్రి 8.50 గంటలకు భారత భారతిలో ఒక కార్యక్రమం ప్రసారమవుతుంది. డాక్టర్ రామమూర్తి 'రేడియో' ఈ కార్యక్రమాన్ని నడుపుతారు.

ఖాదీ, కుటీర పరిశ్రమల అభివృద్ధికి కార్యక్రమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 4

ఖాదీ, కుటీర పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల లోటు ఒక కార్యక్రమాన్ని రూపొందించిందని దీనికోసం తగిన ఆర్థిక సహాయం అందజేసేందుకు కేంద్ర ఖాదీ పరిశ్రమల కమిషన్ హామీ ఇచ్చిందని లోక్ అదాలత్ శ్రీ టి. శ్రీరాములు తెలియజేశారు.

ఖాదీ విభాగాలను పటిష్టపరచడం చేయడం కొన్ని కొత్త సహకార సంఘాలను, మరికొన్ని విభాగాలను ఈసంవత్సరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని. కేంద్ర ఖాదీ కమిషన్ ప్రస్తుతానికి అయిదు లక్షలు సమకూర్చిందని శ్రీ టి. శ్రీరాములు తెలిపారు.

రోడ్డుకు సారీ కేటాయించే 170 లక్షల మొత్తంతోపాటుగా నగరంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల ఎంపోరియమ్‌ను ప్రారంభించేందుకు 22 లక్షలను కేంద్ర ఖాదీ కమిషన్ మంజూరు చేసిందని అయన చెప్పారు. ఖాదీలోర్డుకు రావలసిన వాట బకాయిలు వసూలు చేసుకునేందుకు త్వరలోనే రంగంలోకి దూకుతామని మార్చి

జాతీయ అవార్డులకు ఎంపికైన రాష్ట్రపతిచర్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

ఈయేడు ఉపాధ్యాయ దినంనాడు జాతీయ అవార్డులను ఇవ్వడానికి 85 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.

ఈ 85 మందిలో 50 మంది ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసేవారు. 35 మంది హైస్కూళ్ళలో పనిచేసేవారు. సంస్కృత పాఠశాలలనుండి తొమ్మిదిమంది ఉపాధ్యాయులను. అరబిక్, పర్షియన్ పాఠశాలలనుండి ఐదుగురు ఉపాధ్యాయులకు ఈ అవార్డులకై ఎంపిక చెయ్యాల్సి ఉన్నది

జాతీయ అవార్డులు ఇవ్వడానికై ఆంధ్రప్రదేశ్‌నుండి ఎంపిక అయినవారు: ప్రాథమిక పాఠశాలలు: శ్రీయుతులు పెంటపాటి గోవిందరావు వెంగళవారి పాలెం, పశ్చిమ గోదావరిజిల్లా. కొత్తపల్లి వీరభద్రరావు ఇంద్రపాలెం తూర్పుగోదావరిజిల్లా పి. లక్ష్మయ్య, మల్లెల చిత్తూరుజిల్లా వేమూరి జనార్దనరావు మద్దిపల్లి నిజామాబాద్ జిల్లా. సెకండరీ పాఠశాలలు: మిక్కాల వీరరాఘవ కర్మ గోవిందపల్లి కర్నూలుజిల్లా సల్లపూడి సూర్యనారాయణ పేలంగి తూర్పుగోదావరి జిల్లా.

కర్ణాటకలో భూసంస్కరణల ట్రిబ్యునళ్లపై హైకోర్టువిమర్శ

బెంగుళూరు, సెప్టెంబరు 4

దేశంలో వ్యక్తిస్వాతంత్ర్యము, కాపాడవలసిన పాలన వునుద్దరించబడినదృష్ట్యా భూసంస్కరణల ట్రిబ్యునల్స్ ద్వారా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కర్ణాటక రాష్ట్ర భూసంస్కరణల చట్టంలో తగు సవరణలు చేయడం అవసరమని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి. కె. గోవిందబట్టి సూచించారు.

టీచర్ జిల్లాలో దార్వాడ్‌లోని భూసంస్కరణల ట్రిబ్యునల్ ఒక కేసులో ఇచ్చిన ఉత్తర్వులు కొట్టివేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై వివరణ చేస్తూ పైమాటలు పలికారు.

కర్ణాటక రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం క్రింద ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్స్ వంటివి ఏ ఇతర రాష్ట్రాలలోనూ కానరాదనీ రాష్ట్రాన్ని ఎదిరిస్తే శాసన పరమైన పాలన గల ప్రజాస్వామ్య దేశాల్లో ప్రపంచంలో ఎక్కడా కానరాదనీ ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

భూ సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేసే నెపంతో కర్ణాటక రాష్ట్రంలో భూసంస్కరణల ట్రిబ్యునల్స్‌కు ప్రత్యేక కారికారం కలిగి ఉండేట్లు చట్టరీత్యాగానే వాస్తవ గానీ చిక్కు ఏర్పాటుండాలన్న సమస్యలపై నిర్ణయం తీసుకొన గలిగేట్లు నెలకొల్పాలనీ ట్రిబ్యునల్ కైర్మన్‌గా అసిస్టెంట్ కమిషనర్‌నియమించి మిగతా సభ్యులుగా రాజకీయ నాయకులే ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నియమించిందనీ ప్రధాన న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

ఏ వ్

బలం, పుష్టికి
డాక్టర్ మల్లిక్

ఆర్.ఎం.పి. పెన్సు స్పెషలిస్టును సంప్రదించండి. వీరు బలహీనతకు నిర్దిష్టమైన చికిత్స చేయుదురు.

గత 150 సంవత్సరాలుగా వీరు వైద్య రంగంలో గణనీయమైన సేవను చేసియున్నారు. వీరిని సంప్రదించి కొత్త శక్తితుమును, కొత్త శక్తి, బలాన్ని పొంది శాంతమైన జీవితాన్ని సుఖమయం చేసుకోండి.

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్వరాకిను దగ్గర, నారాయణగూడ
హైదరాబాదు, ఫోను: 61410
వేళలు: ఉదయం 10 నుండి 1 గంట.
సాయంత్రం 4 నుండి 9 గంటలు

Corrugated Boxes for Eggs
All Boxes in 5 ply.

7 Trays 1st Quality Rs. 3-50
7 Trays 2nd Quality Rs. 2-95
8 Trays 1st Quality Rs. 3-60
8 Trays 2nd Quality Rs. 3-15
Printing Charges 10 Paise extra Per box
Ready stock Available Any Quantity
For Further Details Contact:
A. K. PACKAGING CORPORATION
S. D. Road, Secunderabad
Phone: 73309 / 76278 PABX

గ్రుడ్లకు
కోరుగేటెడ్ పెట్టెలు

అన్ని పెట్టెలు 5 ప్లయ్‌లో గలవు
7 ట్రేలు మొదటి క్వాలిటీ రు 3-50
7 ట్రేలు రెండవ క్వాలిటీ రు 2-95
8 ట్రేలు మొదటి క్వాలిటీ రు 3-60
8 ట్రేలు రెండవ క్వాలిటీ రు 3-15
ప్రింటింగ్ ఛార్జీలు
పెట్టెకు అదనంగా 10 పైసలు
ఎంత క్వాంటిటీ ఐనా
రెడీ స్టాకులలో లభించును
ఇతర వివరాలకు సంప్రదించండి:-
ఎ. కె. ప్యాకేజింగ్
కార్పొరేషన్
ఎస్. డి. రోడ్, సికిందరాబాద్
ఫోన్: 73309/76278 పి ఎబి ఎక్స్

విద్యుదుత్పాదన పెంచాలని రాష్ట్రాలకు కేంద్రం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

విద్యుచ్ఛక్తి ఉత్పాదనను అత్యధికమైనంత వరకు పెంచాలని, విద్యుత్ సరఫరాలో కలిగే లోపాలను తొలగించి పరిస్థితిని మెరుగుపరిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేయాలని కేంద్ర ఇంధనశాఖ మంత్రి శ్రీ పి రామచంద్రన్, ఈశాన్య బెంగాల్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు నేడు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రులు శ్రీ జ్యోతిబాసు శ్రీ నీలమణిరౌతరాయ్ శ్రీ కర్పూరీఠాకూర్‌లకు విడివిడిగా శ్రీ రామచంద్రన్ లేఖలు వ్రాస్తూ పై విధంగా పేర్కొన్నారు.

కలకత్తాలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచవలసిన అవసరత గురించి, దుర్గాపూర్ ప్రాజెక్టు నుండి దుర్గాపూర్ ఎరువుల కర్మాగారానికి విద్యుత్ సరఫరా అందజేయవలసిన అవసరాన్ని గురించి శ్రీ జ్యోతిబాసుకు వ్రాసిన లేఖలో శ్రీ పి. రామచంద్రన్ నొక్కివక్కాణించినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాయడానికి పూర్వం ఆయా రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి శ్రీ రామచంద్రన్ నాలుగ్యంగా తెలుసుకున్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రికి వ్రాసినలేఖలో ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణాన్ని త్వరితగతి పూర్తిచేయాలని కేంద్ర ఇంధన మంత్రి శ్రీ రామచంద్రన్ కోరారు.

ఒరిస్సాలో విద్యుచ్ఛక్తి పరిస్థితి సంతృప్తికరంగాఉన్నప్పటికీ రూర్కెలాకు దాటినంత విద్యుత్ సరఫరా జరగడంలేదని శ్రీ పి రామచంద్రన్ పేర్కొన్నారు బలిమెల జల విద్యుత్కేంద్రం నిర్మాణం పూర్తయినప్పటికీ బలిమెల నుండి తిరువాలి మధ్య ట్రాన్స్‌మిషన్ లైన్లు లేకపోవడం వల్ల ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని ఒరిస్సాలో దక్షిణం నుండి ఉత్తర భాగం వరకు సరఫరా చేసే అవకాశం లేదని శ్రీ రామచంద్రన్ తెలియచేశారు. వర్షాకాలంలోగా తల్‌చేరు వద్ద నాణ్యమైనదిగా పూర్తిచేయాలని ఒరిస్సా ముఖ్యమంత్రికి ఆయన సలహా ఇచ్చారు.

తల్‌చేరు - రూర్కెలా ట్రాన్స్‌మిషన్ లైన్ తూనెలో పూర్తవుతుంది. అయితే రూర్కెలాలో సబ్‌స్టేషన్ మార్చి 1979 నాటికి పూర్తికావలసి ఉన్నది. అందువల్ల తల్‌చేరు ట్రాన్స్ పోర్టులైన్ వల్ల ఉపయోగం కలిగేందుకు రూర్కెలా సబ్‌స్టేషన్ నిర్మాణం త్వరలో జరగాలని శ్రీ రామచంద్రన్ కోరారు.

బీహార్ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో విద్యుచ్ఛక్తి సరఫరాలో జరుగుతున్న అంతరాయం గురించి శ్రీ రామచంద్రన్ ప్రస్తావించారు. రాష్ట్రంలోని భాగ్గు, రాగిగనులలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వల్ల ఎంతో నష్టం, ఇబ్బంది కలుగుతాయని ఆయన తెలిపారు.

విద్యుత్ సరఫరా, ఉత్పత్తి వ్యవహారాలలో బీహార్ విద్యుచ్ఛక్తిబోర్డు మరింత తీవ్రంగా కృషి చేయాలని శ్రీ రామచంద్రన్ బీహారీ ముఖ్యమంత్రికి సలహా ఇచ్చారు పట్రాట్, ధరావి విద్యుత్ కేంద్రాలను అభివృద్ధి పరచాలని, పోలాండ్ నిపుణులు ఈరెండు విభాగాలను పరిశీలించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈశాన్యరాష్ట్రాలలో పారిశ్రామిక అభివృద్ధికి దేశ అర్థిక పరిస్థితి ముఖ్యంగా ఉపకరించి ఉన్నదని, పారిశ్రామికాభివృద్ధికి విద్యుత్ సరఫరా, సక్రమంగా ఉండాలని, ఎక్కువగా విద్యుత్ ఉత్పత్తికావాలని శ్రీరామచంద్రన్ ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు.

ఉర్దూ వార్తాపత్రికపై కాశ్మీర్‌లో నిషేధం

శ్రీనగర్, సెప్టెంబర్ 4

జలంధర్ నుండి ప్రచురితమయ్యే ప్రముఖ ఉర్దూ దినపత్రిక "హింద్ సమాచార్" జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పంపిణీ జరుగకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అత్యవసర పరిస్థితి తొలగించిన తరువాత ఒక రాష్ట్ర ప్రభుత్వం ఒక వార్తా పత్రికపై నిషేధాన్ని విధించడం ఇదే ప్రథమమని భావిస్తున్నారు.

ముందే తెలిస్తే-

వాషింగ్టన్, సెప్టెంబర్ 4 (రాయిటర్)

రిచర్డ్ నిక్సన్ తను అమెరికా అధ్యక్షపదవిలో కొనసాగుతున్న వ్యక్తి జరిగిన విచారణలలో ఒక దానిని గురించిన అసలు విషయాన్ని ఇటీవల ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో బయట పెట్టాడు.

రిచర్డ్ నిక్సన్ తన అధ్యక్ష పదవి ఘనతను నిరూపించుకొనదానికై రహస్యంగా ఏర్పాటుచేసిన టేపరికార్డింగ్ విధానం ఆయన పదవికే ఎసరు తెచ్చింది.

అధ్యక్షపదవికి కోల్పోవలసిన పరిస్థితికి దారితీసిన వాటర్‌గేట్ టేపులను ఎందుకు తీయక ముందుగా ధ్వంసం చేయలేదు అన్న ప్రశ్నకు ఆయన ఇచ్చిన జవాబు కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

"నేరారోపణకు ఆ టేపులే కారణమౌతాయని తెలిసి ఉంటే వాటిని తప్పక ధ్వంసం చేయించి ఉండేవాడిని. అందుకాక నా సహాయకులలో ముఖ్యుడికి ఒకసారి ఆ విషయం చెప్పానుకూడా. ఆ టేపులపైన సరాన్ని రుజువుచేసే సంధానలున్నాయని అనుకొని ఉంటే డిలెట్స్‌లాగా నేనుకూడా వాటిని ధ్వంసం చేయించి ఉండేవాడిని" అని నిక్సన్ తన టెలివిజన్ ఇంటర్వ్యూలో బ్రిటిష్ టెలివిజన్ ప్రతినిధి డేవిడ్ ఫ్రాస్టుతో అన్నారు.

నిక్సన్‌తో వివిధ ఇంటర్వ్యూలను ఇతవరచి ఈ వారం వాటిని ప్రసారం చేస్తున్నారు.

శ్రీలంకలో అల్లర్ల వెనుక రష్యా అదృశ్యహస్తంలేదని ప్రకటన

కొలంబో సెప్టెంబర్ 4

శ్రీలంకలో తలెత్తిన తమిళుల విభజనోద్యమం వెనుక సోవియట్ రష్యా అదృశ్య హస్తం ఉన్నదన్న ఆరోపణను ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయం ప్రతినిధి ఒకరు ఖండించారు. ఈ ఆరోపణపూర్తిగా నిరాధారమయినదని, అభూతకల్పన అని ఆయన అన్నారు.

శ్రీలంక అల్లర్ల వెనుక రష్యా హస్తం ఉన్నదని, ప్రత్యేకవాదుల ఆందోళన యెడ ప్రస్తుతం ఇక్కడ సర్వత్రవిస్తున్న ఇద్దరు సోవియట్ కార్మిక నాయకుల సానుభూతి చూపారని ఆరోపిస్తూ ప్రభుత్వం విర్యహిస్తున్న రెండుదినపత్రికలు దద్దరిల్లేయన్". "డైలీ మిర్రర్" నిన్న ప్రచురించిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆ ప్రతినిధి పైవిధంగా అన్నారు. శ్రీలంక రష్యాల మధ్య స్నేహ సంబంధాల ఎట్టిస్థితిలో ఈ ఇద్దరు కార్మిక నాయకుల దేశంలో పర్యటిస్తున్నారని ఆయన వివరించారు.

ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోకపోవడం రష్యా విదేశాంగ విధానమని ఆ ప్రతినిధి స్పష్టం చేశారు.

శ్రీలంక కార్మికసంఘమయిన సిలన్ వర్కర్స్ కాంగ్రెస్ ఆహ్వానంపై విదిరోజుల పాటు పర్యటించడానికి ఇక్కడకు వచ్చిన ఇద్దరు రష్యా కార్మిక నాయకులు సోమవారం నాడు దేశం విడిచిపోవాలని శ్రీలంక ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఇద్దరూ తమిళుల విభజనోద్యమానికి మద్దతు ప్రకటించి ఆందోళనకు తమ సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వ పత్రికలు రెండు నిన్న ఆరోపించాయి. శ్రీలంక అల్లర్ల వెనుక రష్యా ప్రమేయం ఉన్నదని కూడా ఆ పత్రికలు వ్రాశాయి.

సిలన్ వర్కర్స్ కాంగ్రెస్ ఈ ఆరోపణను త్రోసిపుచ్చుతూ తమ సంఘంలో ఆ ఇద్దరు కార్మిక నాయకులు ఎటువంటి చర్చలు జరపలేదని ప్రకటించింది.

నాగాలాండ్ అసెంబ్లీకి నవంబరులో ఎన్నికలు

కలకత్తా సెప్టెంబర్ 4

నాగాలాండ్ విధానసభకు మహాలా నవంబరులో ఎన్నికలు జరగవచ్చునని భావిస్తున్నట్టు గవర్నర్ శ్రీ ఎల్ పి సింగ్ నేడిక్కడి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు కూడా ఆయన తెలియజేశారు.

ఆకాశవాణి, దూరదర్శనలకు
స్వయం పాలనాధికారం
సూచనలు పంపవచ్చు

ఆకాశవాణి, దూరదర్శన్ విస్తృతిరంగా, వస్తువిషయాలో పనిచేసేందుకు ప్రభుత్వాధీనతనుండి స్వేచ్ఛను పొందాలన్న సూత్రాన్నమనరించి ఈరెండు ప్రచార మాధ్యమాలు పనిచేసే విధానాన్ని పరిశీలించి, ఇకముందు చేయవలసిన మార్పులకు సంబంధించిన సిఫార్సులు చేసేందుకు పదికొందు మంది సభ్యులతో ప్రభుత్వం ఒక కార్యాచరణ బృందాన్ని నియమించింది.

2 ఈక్రింది వాటికి సంబంధించి ఉపయుక్తమయిన సూచనలను కార్యాచరణ బృందపు పరిశీలనకు సమర్పించవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంత పాలన నిర్వాహకులు, సంస్థలు, వ్యక్తులు లిఖిత పూర్వకంగా తమ సూచనలను (బైపుచేసి రెండు ప్రతులు పంపితే మంచిది) 1977 సెప్టెంబరు 30లోగా పంపుకోవాలి: బృందం పరిశీలించవలసినవిషయాలు ఇవే:

ఎ) ఇతర ప్రజాస్వామ్య దేశాలలో రేడియో ప్రసారాలకు సంబంధించి స్వయంపాలనా ప్రతిపత్తిగల వివిధ సంస్థలను దృష్టిలో ఉంచుకుని, ఆకాశవాణి దూరదర్శన్‌లకు సంపూర్ణ స్వయంపాలనా ప్రతిపత్తి ఇవ్వాలన్న ప్రతిపాదనలో పని, ఆర్థిక విషయాలు, చట్ట సంబంధ విషయాలను పరిశీలించటం.

బి) స్వయంపాలనా ప్రతిపత్తిగల సంస్థ(ల) స్వరూప స్వభావాలు, ప్రభుత్వంతో దాటికిగల సంబంధాన్ని గురించి మాదనలివ్వటం.

సి) ఈ రెండు ప్రచార మాధ్యమాలకు స్వయంపాలనా ప్రతిపత్తిని కల్పించివ్వటం పనిచేసే నిబ్బందిని అందులో మిళితంచేసుకోవటం, వారికి సరయిన స్థానం కల్పించటం, వారి స్థానే ఇతరులను భర్తీ చేయటాన్ని గురించి పరిశీలించి, పార్సులు చేయటం.

డి) కార్యాచరణ బృందం చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినట్లయితే జాప్యం లేకుండా ప్రతిపాదనను అమలు పరిచేందుకు అవసరమయిన శాసనాన్ని రూపొందించటం.

ఇ) ఈ ప్రచార మాధ్యమాలలో ఇకముందు జరగవలసిన ఏర్పాట్లకు సంబంధించి సిఫార్సులు చేయటానికి కార్యాచరణ బృందానికి వీలుకలిగించే ఇతర అనుబంధ విషయాలను పరిశీలించటం.

3 ఇందుకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు ఈ క్రింద సంతకం చేసిన వారి పేరులో వారి కార్యాలయ చిరునామా రూమ్ నం. 550, ఎ. వింగ్, శాస్త్రి భవన్, న్యూఢిల్లీ-110001కు పంపుకోవాలి మూడు నెలల్లోగా ఈ బృందం తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించవలసి ఉన్నందున విస్తృత చేరికకు పాటించటం తప్పనిసరి.

ఈశ్వర్ దాస్
మెంబర్-సెక్రటరీ,
వర్కింగ్ గ్రూప్ ఆన్ ఆకాశవాణి అండ్ దూరదర్శన్

Davp-77/197

కొత్తమంత్రులజీవితవిశేషాలు

ఆర్. వీరపరెడ్డి

శ్రీకొండా వీరపరెడ్డి 1922 ఆగస్టు 28న గుంటూరు జిల్లా దాచవల్లి తాలూకాలోని పండిళ్ళపల్లిలో జన్మించారు. 1936 నుండి 1941 వరకు విద్యార్థి ఫెడరేషన్ అర్థనైజింగ్ కార్యదర్శిగానూ రాష్ట్ర ఫెడరేషన్ కార్యనిర్వాహక సభ్యుడుగానూ పనిచేశారు.

1942 నుండి కిసాన్‌సభ సభ్యుడుగానూ, దాచవల్లి తాలూకా యువజన లీగ్ అధ్యక్షుడుగాను వ్యవహరించారు. 1946 నుండి గుంటూరు జిల్లా కాంగ్రెస్‌సంఘం సభ్యుడుగాను, ఉన్నారు. డి. సి. సి. ఉపాధ్యక్షుడుగానూ కార్యదర్శిగానూ వ్యవహరించారు. శ్రీ నారపరెడ్డి 1957 నుండి 1962 వరకు పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారు. 1957 నుండి కేంద్రప్రోగాకు సంఘం సభ్యుడుగా పనిచేశారు. 1964 నుండి 1967 వరకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షులుగా పనిచేశారు.

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టరుగానూ, గుంటూరు జిల్లా పరిషత్ సభ్యులుగానూ వ్యవహరించారు. గుంటూరు జిల్లా పొగాకు ప్రొసెసింగ్, మార్కెటింగ్ సంఘం అధ్యక్షులుగానూ గుంటూరు సహకార మార్కెటింగ్ సంఘం డైరెక్టరుగానూ వ్యవహరించారు.

ఆయన రాష్ట్రీయ పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టరుగానూ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ డైరెక్టరుగానూ వ్యవహరించారు.

శ్రీ రెడ్డి 1960లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యుడుగా ఎన్నికైనారు. ఆతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టరుగా కూడా వ్యవహరించారు 1969లో బ్రహ్మానంద రెడ్డి మంత్రి వర్గంలో పనిచేశారు.

ఎమ్. మాణిక్‌రావు

శ్రీ ఎమ్. మాణిక్‌రావు, 1931 సెప్టెంబర్ 5వ తేదీన గుల్బర్గా జిల్లాలోని మాల్కూడ్ గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. హైదరాబాద్‌లోని వివేకవర్ధని ఉన్నతపాఠశాలలో విద్యనభ్యసించారు. స్వాతంత్ర్యసమరంముమ్మరంగా జరుగుతున్నరోజులలో రెండుసార్లు అరెస్టు అయినారు.

1959లో జాండూరువంద్యాతీ సమితి, అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. 1962లో హైదరాబాదు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. 1959లో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి శాసనమండలికిఏకగ్రీవంగా ఎన్నికైనారు. తాంతూరు నియోజక వర్గంలో జరిగిన ఉప ఎన్నికలలో శాసనసభకు ఎన్నికైనారు 1972 సాధారణ ఎన్నికలలో అదే నియోజకవర్గం నుండి పోటీలేకుండా ఎన్నికైనారు.

శ్రీ మాణిక్‌రావు రాష్ట్ర గమల కార్పొరేషన్ డైరెక్టరుగా వ్యవహరించారు. చేతి పనుల మండలి, ఇతర అనేక సహకార సంఘాలు, సంస్థలలో ఆయనకు సన్నిహిత సంబంధం వుంది.

1971లో పి.వి. మంత్రివర్గంలో ఆయన మున్సిపల్‌పరిపాలనా శాఖను నిర్వహించారు. 1972 సాధారణ ఎన్నికల తర్వాత ఏర్పడిన కొత్త మంత్రివర్గంలో కూడా ఆయన అదేశాఖ నిర్వహించారు.

కొమ్మూరు అప్పదుదొర

శ్రీ కొమ్మూరు అప్పదుదొర, 1910 లో విశాఖపట్టణం జిల్లా భోగాపురంలో జన్మించారు. 1931 లో స్వాతంత్ర్య ఉద్యమం ముమ్మరంగా జరుగుతున్నపుడు ఆయన గాంగ్రెస్‌లో చేరారు.

ఆయన జిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగానూ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సభ్యులుగానూ వ్యవహరించారు. 1958 నుండి 1962 వరకు శాసనమండలి సభ్యులుగా ఉన్నారు. శ్రీ దొర విశాఖజిల్లాలోని భూమి తనఖా బ్యాంకు డైరెక్టరుగా వ్యవహరించారు. ముఖ్యంగా వ్యవసాయదారులకు ఉపయోగపడే అనేక సహకార సంఘాల అభివృద్ధికి ఆయన కృషిచేశారు.

శ్రీ అప్పదుదొర 1972 లో జరిగిన సాధారణ ఎన్నికలలో విశాఖపట్టణం జిల్లా భోగాపురం నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికైనారు.

కె. రాంరెడ్డి

శ్రీ కె. రాంరెడ్డి 1940 జూన్20వ తేదీన హైదరాబాదు జిల్లా నర్సి జా లూ కాలోని మహ్మదాబాదులో జన్మించారు. 1961 లో న్యాయశాస్త్ర పట్టా తీసుకున్నారు. ఆయన కళాశాలలో చదివే రోజులలో విద్యార్థి కార్యక్రమాలలోనూ, క్రీడలలోనూ చురుకుగా పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి, జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. జాతీయవాది అయిన శ్రీ రెడ్డి కాంగ్రెస్ నిర్వహించిన వివిధ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు.

శ్రీ రెడ్డి 1967 లో ప్రత్యేకమంగా కాంగ్రెసు అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికైనారు. 1972 మార్చి వరకు చీఫ్‌విప్‌గా వ్యవహరించారు.

1972లో సాధారణ ఎన్నికలలో హైద్రాబాదు జిల్లా నర్సి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్టుపై తిరిగి ఎన్నికైనారు.

పల్లా వెంకటరావు

శ్రీ పి. వెంకటరావు, 1918 డిసెంబరు 16నతూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం తాలూకాలోని కాసెలంకలో జన్మించారు. ఆయన ప్రముఖ జాతీయవాది స్వాతంత్ర్య సమరం ముమ్మరంగా జరిగిన సమయంలో 1930 ఆ ప్రాంతంలో ఆయన కాంగ్రెసులో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నారు.

శ్రీ రావు ప్రసిద్ధ సహకారవాది రాష్ట్రంలోని అనేక సహకార సంస్థల అభివృద్ధికి ఆయన కృషి చేశారు. సహకార శిక్షణ సంస్థ సభ్యునిగా, ఢిల్లీలోని జాతీయ సహకార సంఘం డైరెక్టరుగా రాష్ట్రంలో సహకార ఉద్యమ పెంపుదలకు ప్రశంసార్హమైన కృషి చేశారు.

ఆయన అమలాపురంలోని కేంద్ర బ్యాంకుకు డైరెక్టరుగా వ్యవహరించారు. జాతీయ కొబ్బరి అభివృద్ధి మండలిలోనూ, మత్స్య పరిశ్రమ కేంద్రమండలితోనూ సన్నిహిత సంబంధం కలిగి ఉన్నారు.

శ్రీ రావు 1972 ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్టుపై చెయ్యేరు నియోజక వర్గంనుండి అసెంబ్లీకి ఎన్నికైనారు.

లక్ష్మీనారాయణ్ యాదవ్

37 సంవత్సరాల యువకులైన శ్రీ లక్ష్మీనారాయణ యాదవ్, కాంగ్రెస్‌లో జన్మించారు. నర్సాపూర్ తాలూకా శివనగర్‌లో ప్రాథమికవిద్య అభ్యసించారు. ఆ తర్వాత నిజామాబాద్‌లోని మహబూబ్ కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. విశాఖ కళాశాలనుండి పట్టభద్రులైనారు.

ఆయన తమ కళాశాలలో చదివే రోజులలో విద్యార్థి కార్యక్రమాలలో ప్రత్యేక శ్రద్ధవహించారు. జాతీయవాది అయిన శ్రీ యాదవ్ కార్మిక సంఘాల ఉద్యమాన్ని నిర్వహించి వాటిలో ప్రముఖపాత్ర వహించారు. హమాలీ సంఘాలకు ఆయన అధ్యక్షులుగా వ్యవహరించారు, ఆల్విన్స్, ఆస్బెస్టాస్, బయో కెమికల్స్ మొదలైన వాటిలో ఐ.ఎన్.టి.యు.సి. కు నిర్వహించారు. ఆయన కృషి వలితంగా కార్మిక సంఘాల ఉద్యమం ఆరోగ్యప్రదమైన మార్గాలలో నడుస్తూ ఈ ప్రాంతంలో కార్మిక సంక్షేమానికి కృషిచేసింది.

శ్రీ లక్ష్మీనారాయణ్ యాదవ్ 1972 జూలైలో శాసనసభ నియోజకవర్గం నుండి శాసనమండలికి ఎన్నికైనారు.

నివాస ప్రాంతాలలో సారా దుకాణాల ఏర్పాటుకు నిరసన

హైదరాబాద్, సెప్టెంబర్ 4

దోమలగూడ శ్మశాన వాటిక వద్ద, గగన్‌మహల్ రోడ్డులోని దేవీప్రసాద్‌బాగ్ వద్ద కల్లు, సారాయి దుకాణాలను ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ లైసెన్సులు మంజూరు చేసినందుకు బి.ఎస్.టి యు సి నాయకుడు శ్రీ సత్యనారాయణ, మల్లేష్, స్థానికులు శ్రీ సి. విజయరావు, శ్రీ ఎం. మోహన్ ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేశారు.

ఆ ప్రాంతాలలో నివసించే ప్రజలు అల్పాదాయం గలవారని, అందులోటులో మద్యపానశాలలుఉండటంవల్లఆ ప్రాంతాలు పేదప్రజానీకం క్రాగుడుకు అలవాటుపడి ఎతనపైపోతారని పేర్కొన్నారు. అందువల్ల ఈ దుకాణాలు

సత్తుపల్లిలో మునిసిఫ్ కోర్టుప్రారంభోత్సవం

ఖమ్మం సెప్టెంబరు 4

ఖమ్మంజిల్లా సత్తుపల్లి తాలూకా కార్యాలయ నూతన భవనాలలో ఏర్పాటు చేసిన మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. మాధవరావు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

చట్టాన్ని అమలు పరచడానికి న్యాయస్థానాలు ఉన్నాయనీ, ప్రజలు చట్టాన్ని మన్నించినపుడే చట్టం ప్రజలను రక్షించగలదని ఆయన చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. కొండలరావు సభకు అధ్యక్షత వహించారు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ పాండురంగారావు అతిథులకు స్వాగతం చెప్పారు. చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ వి. సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

విదేశీ కరెన్సీపై ఫిలిప్పీన్స్ ఆంక్షలు

మనిలా, సెప్టెంబర్ 4

అమెరికన్ డాలర్లు, తదితర విదేశీ కరెన్సీని చట్టవిరుద్ధంగా ఎవరూ కలిగి ఉండరాదని ఫిలిప్పీన్స్ కేంద్ర బ్యాంక్ ఆదేశించింది. దేశంలో మూడు రోజుల కంటె ఎక్కువగా కాలంగడిపే యాత్రికులకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది.

చట్ట విరుద్ధంగా విదేశీ కరెన్సీని అమ్మేవారు, కొనేవారు కూడా శిక్షార్హులేనని, వారికి 20పేసో పెసోస్ (2675 డాలర్లు) జరిమానా. అయిదు సంవత్సరాల జైలుశిక్షను ప్రభుత్వం విధించగలదని ప్రకటనలో హెచ్చరించారు.

హరిజనసంక్షేమమంత్రి చినబగిరాల సందర్శన

పమిలీపట్టణం, సెప్టెంబరు 4

హరిజన సంక్షేమశాఖామంత్రి శ్రీ పి. మహేంద్రవాడ్ నిన్న చినబగిరాల గ్రామాన్ని సందర్శించారు. ఇక్కడి హరిజనులకు మరోదెబ్బై ఇళ్ళ స్థలాలు పంచి పెడతారని, హరిజనవాడలో మంచినీటి సౌకర్యానికి ఓవర్ హెడ్ టాంక్ త్వరలో నిర్మిస్తారని ఆయన చెప్పారు.

హరిజనులు నిర్భయంగా తమ జీవనోపాధి గడుపుకోవచ్చునని ప్రభుత్వం వారికి తగిన రక్షణ కల్పించగలదని ఆయన హామీ ఇచ్చారు. ఆర్థిక, సాంఘిక రంగాలలో వస్తున్న మార్పులను గమనించి హరిజనులు బలహీనవర్గాలవట్ల సోదర భావంతో ప్రవర్తించాలని ఆయన కోరారు.

బహిరంగ ఆహ్వానం

మీరు

వేలకువేల రూపాయలు గడించటానికై యిదే మా ఆహ్వానం!

నాయుడు సేవింగ్స్‌లో ఏజంటుగా చేరండి. మీరు చేర్చవలసిన కనీస మెంబర్లు 5 గురు మాత్రమే!

ఏజంటుగా మీకు లభించే అత్యంత ఆశ్చర్యకరమైన కమీషన్ ఛార్టు పరిశీలించండి!!

మెంబర్ల సంఖ్య	నెలలు	నెల 1కి	మొత్తం కమీషన్	మెయిన్ ఏజంటుకు కమీషన్ లభించు నెల	మెయిన్ ఏజంటు కమీషను	ఒక్క చూపులో మీకు లభించే మొత్తం కమీషను
5 మంది 24	1	5/-	5-00		1-00	రు. 144/-
5 మంది 24	2	3/-	3-00			రు. 216/-
5 మంది 24	3	2/-	2-00			రు. 264/-
25	4 మంది 8	1/-	5-00			రు. 400/-
50	9 మంది 15	1/-	7-00			రు. 1150/-
100	16 మరియు 17	1/-	2-00			రు. 2500/-
250	18 మరియు 19	1/-	2-00			రు. 6750/-
500	20,21 మరియు 22	1/-	3-00	28వ నెల	1-00	రు. 15,500/-
1000	25	2/-	2-00	25వ నెల	1-00	రు. 34,000/-
1500	30	3/-	3-00	30వ నెల	1-00	రు. 57,000/-
2000	40	4/-	4-00	40వ నెల	1-00	రు. 86,000/-
3000	50	5/-	5-00	50వ నెల	2-00	రు. 1,50,000/-
			43-00		7-00	
			7-00			
ఒక్కొక్క మెంబరుతరపున మీకు వచ్చేమొత్తంకమీషను			50-00			

మీ కోసం ప్రత్యేక సదుపాయములు:—
పై ఛార్టు కమీషను మాత్రమే కాకుండా ప్రతి నూరు మంది మెంబర్లు పూర్తికాగానే ఏజంటుకు రూ. 125/-లు (లేదా) మెయిన్ ఏజంటుకు రూ. 150/-లు బహుమతి క్రింద లభించును.

ఇంకా:-

మీ తరపున చేరిన మెంబరుకు రూ. 500/-గాని అంతకు మించిగాని బహుమతి పత్రమముగా గెలుపొందినయెడల, కంపెనీవారిచే ఏజంటుకు బహుమతి మొత్తంపై 8% కమీషనుకూడా ఇవ్వబడును.

తేది 5-9-77 నుండి తేదీ. 4-10-77 లోపుగా 30 మంది మెంబర్లను చేర్చిన వారికి పై కమీషన్లు కాకుండా రూ. 1,116/-బహుమతిపొందే అవకాశంకూడా కలదు.

మెంబర్లు, ఏజంట్ల ప్రయోజనానికై
నాయుడు సేవింగ్స్ (ప్రై) లిమిటెడ్
విశాఖపట్నం 530001 వారిచే జారీచేయబడినది
N.B: అధిక వివరములకు, లిటరేచరుకు మాకు వ్రాయండి.
త్వరలో డ్రా తేదీ, స్థలం ప్రకటించబడతాయి.

విడుదలకోసం 16మంది నక్సలైట్ల నిరాహారదీక్ష

కలకత్తా, సెప్టెంబర్ 4

తక్షణం తమకు విడుదల చేయాలని గట్టిగా కోరుతూ, మిడ్నాపూర్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న 16 మంది నక్సలైట్లు గతనెల 30వ తేదీ నుండి నిరాహారదీక్ష చేస్తున్నట్టు మార్క్సిస్టు లెనినిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన శాసన సభ్యుడు శ్రీ సంతోష్‌రానా నిన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు.

ప్రవేశపెట్టబడుచున్నది
మోపెడ్ ధరకు ఇండియాలోని ప్రథమ మినీ మోటార్ సైకిల్
పనికి లేదా విరామానికి
అధిక పెట్రోల్ నిల్వచేయును
వెనుక మాకర్స్ డ్యూయల్ సీట్,

చివరి 4 రోజులు

వకుటుంబంగా చూడదగ్గ చక్కని సాంఘిక చిత్రం!

అత్యుత్తమ చిత్రధారి

రైతు బిడ్డ

(కొత్తకాపి)

దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు

కా. ఎస్. టి. రామారావు, వాణిశ్రీ, జగ్గయ్య, సత్యనారాయణ

చిత్రాణి (సికిందరాబాద్)

రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30 గంటకు

— శ్రీ లక్ష్మీనారాయణ ఫిలిం రిలీజ్

నేడే చూడండి — నేడే చూడండి

రోజు 3 ఆటలు: 2.30, 6_15, 9_30



పంచాయితి

విజయనిర్మల

సంగం (ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్) — కమల (హైదరాబాద్) — మీరా (ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్) 3_15, 6_45, 10_00

రాజేశ్వర్ (సికింద్రాబాద్) మ్యాట్ని 6_00, 9_30. — దుర్గాకళామందిర్ (వరంగల్) — వినోద (ఖమ్మం)

అడ్వాన్సుబుకింగ్ :— అన్నిథియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటలనుండి మ॥ 1 గంట వరకు, సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు.

విజయవంతమైన 10వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

క్షమనిక:. ముందుగా చేసుకొన్న ఒప్పందము వల్ల ఈ చిత్రం 9వ తేదీ దీపక్ నుండి సాగర్ (ఆనిడ్స్, హైదరాబాదు)లో రెగ్యులర్ షోలుగా మరియు సుదర్శన్ 70 ఎం ఎం లో రోజూ ఉదయం ఆటలు ప్రదర్శింపబడును.

చిలకమ్మ చెప్పింది

లక్ష్మీఫిలింస్

దీపక్ (హైదరాబాద్) — అలంకార్ (సికిందరాబాద్) — నవీన్ (వరంగల్)

9వ తేదీ నుండి:— సాగర్ (హైదరాబాద్) — సుదర్శన్ 70 ఎంఎం (రోజూ ఉదయం 11_30గం॥ ఆటలు)

రమేష్ (విశాఖపట్నం) — భారత్ (మహబూబ్‌నగర్)

9_9_77 శుక్రవారం గొప్ప విడుదల!

గంభీరమైన ఒప్పుకలదరించే సన్నివేశాలు ఉద్రేకంకల్గించే నటన, చక్కని హాస్యం, వీనులవిందైన సంగీతం, తన్మయత్వంతో సహోద్రేక కదుపుచ్చు నవ్వించే హాస్యం. సెస్ సెస్ కలదు వినోదాత్మక చిత్రం!

యువ, ఏ సి ఫిలిమ్స్



భవాని రాజా

కళా॥ జయసుధ, శివకుమార్, కమలహాసన్, శ్రీప్రియ, పద్మప్రియ జయలక్ష్మి

శుక్ర, శని, ఆదివారాలలో 4 ఆటలు!

లత (నాంపల్లి ఎయిర్‌కూల్డ్) — కమల్ (దాదర్ హాల్) — రీగల్ (హైదరాబాద్)

12_30, 3_30, 6_30, 9_30 — 11_00, 2_30, 6_00, 9_15

వినర్వా (సికిందరాబాద్)

11_45, 3_15, 6_30, 9_30

అఖరు 4 రోజులు మాత్రమే

గొప్ప భక్తిరస ప్రధానమైన చిత్రం! ప్రకాశ్ ప్రొడక్షన్స్ వారి సమర్పించు

"స్వామి అయ్యప్ప"

(తెలుగు-కలర్)

రీగల్ — హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2_45, 6_30, 9_30

శ్రీదేవి ఫిలిం రిలీజ్

విజయవంతమైన 9వ సంయుక్త వారం!

రోజు 3ఆటలు: 2_30, 6_15, 9_30.

జీవితరేఖలు

సుదర్శన్ 70 ఎంఎం. (ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు)

సుందర్ — (ఖమ్మం)

అలంకార్ — (హనుమకొండ)

రోజ్ — కరీంనగర్

నటరాజ్ — (మిర్యాలగూడ)

నేడు 173వ రోజు!

ఆలుమగలు

విజయలక్ష్మి — అమీర్‌పేట

రోజు 3 ఆటలు: 2_30, 6_00, 9_30

శ్రీనివాస్ — కోఠి

శ్యామల — (హిమాయత్‌నగర్)

విజయవంతమైన 10 వ సంయుక్త వారం

రోజు 3 ఆటలు 2_30, 6_15, 9_30

దూరమైనదీ బతుకు

సాగర్ — ఆనిడ్స్, హైదరాబాద్

సుదర్శన్ 70 ఎంఎం (ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్)

(రోజూ ఉ॥ 11.30 గం॥ ఆటలు మాత్రమే రెగ్యులర్ షోలు 9_9_77 నుండి)

జగత్ — సైదాబాద్

అఖరి 2 రోజులు

గొప్ప పోరాటపు చిత్రం!

జై సంతోషిమా

(ఈస్ట్‌మన్‌కలర్)

అశోక్ — ఎ/సి, హైదరాబాద్ — మినర్వా, సికిందరాబాద్

రోజూ 3_30, 6_30, 9_30

విజయవంతమైన 14వ సంయుక్త వారం

వైవాహిక్యం

ప్రభాత్ — హైదరాబాదు

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

వెంకటేశ్ — (ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాదు)

రోజూ ఉ॥ 11_30 గం॥ ఆటలు మాత్రమే రెగ్యులర్ షోలుగా

అంజలి — సికిందరాబాదు

(రోజూ ఉ॥ 10_30 గం॥ ఆటలు మాత్రమే రెగ్యులర్ షోలుగా)

కాకతీయ — వరంగల్ — అంబే — ఖమ్మం

రామాటాకీస్ — కొత్తగూడెం

విజయవంతమైన 7వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2_30, 6_15, 9_30

జీవితమే ఒక నాటకం

బసంత్ — ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు

అశోక్ — మహబూబ్‌నగర్ — ప్రభాత్ — ఖమ్మం

సుదర్శన్ 35 mm

5, 6, 7, 8, తేదీలలో

రోజూ ఉ॥ 11_15 గంటలకు

ప్రేమనగర్

కా. ఎ. నాగేశ్వరరావు, వాణిశ్రీ, రాజబాబు, సత్యనారాయణ, కె. వి. చలం, రమాప్రభ

17వ సంయుక్త వారం

ఇండియా మూవీస్

ఎదలోతు

(ఈస్ట్‌మన్‌కలర్)

సుదర్శన్ — 35 ఎం ఎం

రోజూ 3 ఆటలు 2.30, 6_15, 9_30

అత్మకూరులో సంస్కృత దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

అత్మకూరు, సెప్టెంబరు 4

ఇప్పటి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీయుతులు కమలపుల వేంకట సుబ్బారావు అధ్యక్షతన గత శనివారంనాడు సంస్కృత దినోత్సవం జరిగింది. సంస్కృత భాషా ప్రాశస్త్యమును సంస్కృత భాషావసరమును గురించి ఆయన వివరించారు. తర్వాత శ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ డి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచమునందలి సర్వభాషలకు సంస్కృతము తల్లియనీ దానిని నేర్వవలసిన అవసరము భారతీయుల కెంతయున కలదనీ అన్నారు. సంస్కృతభాషాచాణక్యులు శ్రీ కానాల నలచక్రవర్తి సంస్కృతమును ప్రకటనిస్తూ విద్యా సంస్థలలో సంస్కృతమును ఐచ్ఛిక విషయముగా కాకుండా విధిగా ప్రవేశపెట్టిన బాగుండునని సూచించారు శ్రీ నలచక్రవర్తి సభకు వందన సమర్పణ చేశారు.

ఎమ్మిగనూరు నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

ఆకోవి, సెప్టెంబర్ 4

ఎమ్మిగనూర్ రక్షిత నీటి సరఫరా పథకం ప్రథమ దశ నిర్మాణ కార్యక్రమానికి గురువారంనాడు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు.

దీపక్

రోజూ ఉదయం 11_15 గంటలకు

భలే మోసగాడు

కృష్ణ, విజయనిర్మల.

ప్రభాత్

రోజూ ఉదయం 11_30 గంటలకు

'రాముని మించిన రాముడు'

రామారావు, వాణిశ్రీ, టి. నాగేష్, జగ్గయ్య, ప్రభాకరరెడ్డి

బసంత్

ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్

రోజూ ఉ॥ 11_15 గంటలకు

చిక్కడు దొరకడు

ఎన్. టి. రామారావు, జయలలిత, సత్యనారాయణ, కాంతారావు, కృష్ణకుమారి

అలంకార్

రోజూ ఉదయం 11_15 గంటలకు

రంగుల రాట్నం

వాణిశ్రీ, చంద్రమోహన్, విజయనిర్మల

రేపటి నుండి: శ్రీజన్మ

సంగం

ప్రప్రథమంగా ఉదయం ఆటలు:

5, 6, 7, 8 తేదీలలో

రోజూ ఉ॥ 11_15 గంటలకు

"పండంటి కాపురం"

(నరికొత్త ప్రింటు/ఈస్ట్‌మన్‌కలర్)

కా. కృష్ణ, విజయనిర్మల, ఎస్వీరంగారావు, గుమ్మడి, జయసుధ.

Meera

నేటినుండి రోజూ ఉదయం 11_0 గంటలకు

"అదృష్ట జాతకుడు"

రామారావు, వాణిశ్రీ, జ్యోతిలక్ష్మి

రాజబాబు, నాగభూషణం

నేడే చూడండి

రోజూ 3ఆటలు: 2_30, 6_15, 9_30

మంచి మనుషులు

అంజలి — సికిందరాబాదు

నేడే చూడండి

రోజూ ఉదయం 11_30 గంటలకు

రాయల్ — (ఎ/సి) హైదరాబాద్

మనోజ్‌కుమార్ వారి

షిరిడిసాయిబాబ

(సాయిబాబా సంస్థాన్ షిర్డివారి అనుమతితో)

రాజేంద్రకుమార్, హేమమాలిని, కృష్ణ, నిన్హా, ప్రేమ్‌నాథ్ ప్రత్యేకంగా కనిపిస్తారు

చివరి 3 రోజులు

వెంకటరమణా పిక్చర్స్‌వారి

బాలనాగమ్మ

(సరికొత్త కాపి)

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

కా. ఎన్. టి. రామారావు, అంజలి, ఎస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ.

నోబుల్ — మల్లేపల్లి

రోజూ 3 ఆటలు: 2_30 6_00 9_30

నేడే చూడండి!

లిబర్టీ

ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3_30, 6_30, 9_30

నేడే నగరంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రష్యా సర్కస్‌ను చూచి ఆనందించండి!

రష్యన్ సర్కస్ గెలాక్సీ

అడ్వాన్సుబుకింగ్:— 1 నుండి 2 గంటలు

నేడే చూడండి

ప్రశాంత్ — ఎయిర్‌కూల్డ్, సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 3_30, 6_30, 9_30

అశోక్‌లో రోజూమధ్యాహ్నం 12గంటలకు ఒక ఆట కలదు

డి.ఎస్. సుల్తానియా వారి

కిత్‌నే పాస్ కిత్‌నే దూర్

(ఈస్ట్‌మన్‌కలర్)

కా. ఉత్పల్‌దత్, సమీకాతంజ్, హీనాకౌసర్,

— జగదీశ్ అండ్ కంపెనీ రిలీజ్

నేడే చూడండి

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

ఈతరం మనిషి



బొలాజీ — (సుల్తాన్‌బజార్)

విజయవంతమైన 4వ వారం

మహానుభావుడు

సెలెక్ట్ (బొలారం)

రోజూ 3 ఆటలు 2_30, 6_00, 9_30,

నోబుల్ (మల్లేపల్లి)

ప్రతి రోజూ ఉదయం 11_30 గంటలకు

ఈ చిత్రంతోబాటు నటరత్న ఎన్. టి. రామారావుగార్కి స్వర్ణహంస పతకం బహూకరించిన సినీహీరోల్లో ద్వితీయ బహుమతి రీలు చూపబడును.

నేడు 131 వ రోజు

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

శ్రీరామరాజ్యం

వెంకటేశ్ — ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్ — అజంతా — సికిందరాబాద్

భవానీ — కాజీపేట — శ్రీ అశోక్ — గోదావరిఖని

విజయవంతమైన 10వ సంయుక్త వారం!

వింధ్యరాణి

శాంతి (ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్) — షామ్ (ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్) — ప్యారడైజ్ (ఎయిర్‌కూల్డ్, సికిందరాబాద్)

రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30

కృష్ణకళామందిర్ (వరంగల్) — రాఘవమహల్ (ఖమ్మం)

నాగార్జున (మిర్యాలగూడ) — వెంకటేశ్వర (పట్టాభి)

అడ్వాన్స్ బుకింగ్: అన్నిథియేటర్ల లోను పైతరగతులకు కలదు. ఉ॥ 11_00 నుండి 1_00 వరకు మరియు సా॥ 4_00 నుండి 6_00 వరకు.

— శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

9_9_77 శుక్రవారం గొప్ప ప్రారంభం

నూతనంగా పునరుద్ధరింపబడిన సంభాష్ (డీలక్స్ ఎయిర్‌కూల్డ్)లో

మొదటి తెలుగు చిత్రం

11_30, 2_30, 6_00, 9_30

శ్యామ్ — ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాదు — 11_30, 2_30, 6_00, 9_30

చిత్రాణి — సికిందరాబాదు — 11_00, 2_15, 6_15, 9_30

నర్తకి — అల్వాల్ — 11_45, 3_00, 6_45, 10_00

సరోజ్ — వరంగల్ — శ్రీనివాస — ఖమ్మం

తారకరామచిత్ర

జీవితంలో వసంతం

దర్శకత్వం: యు. యస్. వి. ప్రాణి

నిర్మాత బావిశెట్టి వెంకటేశ్వరరెడ్డి

తిరుపతి ఫిలిమ్స్ రిలీజ్

Printed and published by I. Chandrasekhar Reddy on behalf of Andhra Bhoomi from 36, Sarojini Devi Road, Secunderabad-500 003. Editor: Gora Sastry.